18-2Pg1exHMNWJQE.qxd:18-2Pg1exHMNWJQE.qxd 18/02/25 12:01 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

అనంతపురం  fb.com/vaartha

Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

18-2-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 17 పేజీలు: 08+4 వెల: 6.50

రాంచి స్టేషన్‌లో తొక్కిసలాట: స్పృహతప్పిన మహిళలు

ప్రార్థనా మందిరాల చట్టంపై అదనపు పిటిషన్లకు 'నో'



## 2060కి భారత్ జనాభా 170 కోట్లు!

**చైనాను దాటి ముందుకు..**
**ఐక్యరాజ్య సమితి అంచనా**
**50 నుంచి 60 శాతం పెరగనున్న ప్రపంచ జనాభా**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** శరవేగంగా అభివృద్ధిచెందుతున్న భారత్ ప్రపంచదేశాలన్నింటికంటే అత్యధిక జనాభా కలిగిన దేశంగా మారుతోంది. 2060 నాటికి 170 కోట్లమంది జనాభా ఉన్న దేశంగా భారత్ నిలుస్తుందని ఆ తర్వాత 12 శాతం తగ్గుతుందని కూడా ఐక్యరాజ్యసమితి అంచనావేసింది. దీనితో 2060 నాటికి భారత్‌ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశంగా నిలుస్తున్నట్లు ప్రకటించింది. 2024 ప్రపంచ జనాభా >>2

# జిబిఎస్ కేసులపై హై అలర్ట్

**ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తం కావాలి..**
**నియంత్రణ మందులు అందుబాటులో ఉంచాలి**
**లక్ష మందిలో ఒక్కరికి సోకే అరుదైన వ్యాధి**
**గుంటూరు, విశాఖలో 5 కేసులు చొప్పున నమోదు**

**విజయవాడ,ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** జిబిఎస్ వ్యాధిపట్ల ప్రజలెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. జిబిఎస్ కేసులను గుర్తించే విషయంలో అలసత్వం ఉండకూడదన్నారు.ఎక్కడిక్కడ వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తం కావాలి, ప్రతి ఆస్పత్రిలో నియంత్రణ, నివారణ మందులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ వ్యాధిపై ప్రజల్లో అపోహలు తొలగించాలని వైద్యాధికారులను సూచించారు. ఆసుపత్రుల్లో అత్యవసర మెడిసిన్స్, ఇంజక్షన్లు అందుబాటులో ఉంచాలన్నారు. సోమవారం ఉదయం జిబిఎస్ కేసులపై సిఎం చంద్రబాబు తన వ్యక్తిగత కార్యాలయంలో ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు.ఏపీలో గులియన్-బారీ సిండ్రోమ్ కేసులు పెరుగుతున్నాయి. ప్రస్తుతం 17 జిబిఎస్ కేసులు నమోదయ్యాయి. ఇంకా కొన్ని చోట్ల కేసులు పెరుగుతున్నాయి.

ఆరు జిల్లాల్లో జిబిఎస్ కేసులు నమోదయినట్లు అధికారులు గుర్తించారు. విజయనగరం, విజయవాడ, అనంతపురంలో ఒక్కో కేసు చొప్పున కాకినాడలో 4, గుంటూరు మరియు విశాఖలో 5 చొప్పున జిబిఎస్ కేసులు నమోదు అయ్యాయి. ఈ నరాల సంబంధిత వ్యాధి కేసులు రాష్ట్రంలో ఒక్కసారిగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. లక్ష మందిలో ఒక్కరికి మాత్రమేసోకే అత్యంత అరుదైన వ్యాధిగా జిబిఎస్ సిండ్రోమ్ గుర్తించబడింది. రోగనిరోధక శక్తిని జిబిఎస్ సిండ్రోమ్ నశింపజేస్తుంది. అతిగా ఇన్ఫెక్షన్లు, వాక్సిన్‌లు, సర్జరీలు ట్రామా, జన్యుపరంగానూ జిబిఎస్ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. కండరాల బలహీనత, తిమ్మిరి, నడవలేకపోవటం, మింగలేకపోవటం, శ్వాస ఆడకపోవటం లాంటివి ఈ జిబిఎస్ వ్యాధి లక్షణాలు, ఇంట్రా వీనస్ ఇమ్యూన్లో గ్లోబిన్ ఇంజెక్షన్ చేయించుకోవాలని వైద్యారోగ్యశాఖ సూచిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 8వేల వ్యాక్సీన్లను >>2


సోమవారం జిబిఎస్ కేసులపై సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు



## కొత్త సిఇసిగా జ్ఞానేష్ కుమార్

**మరొక కమిషనర్‌గా వివేక్‌జోషి**
**గెజిట్ నోటిఫికేషన్ జారీచేసిన రాష్ట్రపతి**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** కేంద్ర ఎన్నికలసంఘం ప్రధాన కమిషనర్‌గా ప్రస్తుత కమిషనర్‌జ్ఞానేష్ కుమార్ ఎంపియ్యారు. ప్రధాని నరేంద్రమోడీ, న్యాయశాఖమంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్, ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ సభ్యులుగా ఉన్న కమిటీ ప్రస్తుతం కమిషనర్‌గా ఉన్న జ్ఞానేశ్‌కుమార్‌ను ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకానికి ఆమోద ముద్ర వేసింది. జ్ఞానేశ్‌కుమార్ ఇప్పటివరకూ పనిచేసిన కమిషనర్ స్థానంలో వివేక్‌జోషిని నియమించారు. మరోసభ్యుడు ఉత్తరాఖండ్ కేడర్‌కుచెందిన సుఖ్‌బీర్‌సింగ్ సంధు కొనసాగుతున్నారు.ఎంపిక కమిటీకి ఉన్న ప్యానెల్‌లో సభ్యునిగా ఉన్న ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ముందు అభ్యంతరం వ్యక్తంచేసారు. ఎన్నికల సంఘం నియామకాలపై సుప్రీంకోర్టులో >>2

# అన్ని రాష్ట్ర రాజధానుల్లో తిరుమలేశుని ఆలయం

**అంతర్జాతీయ దేవాలయాల సదస్సులో సిఎం చంద్రబాబు**
**హాజరైన మహారాష్ట్ర సిఎం ఫడ్నవిస్, గోవా సిఎం ప్రమోద్ సావంత్ తదితరులు**
**దేశంలో ఆలయాల ఆర్థిక విలువ రూ. 6 లక్షల కోట్లు**


సోమవారం తిరుపతిలో జరిగిన అంతర్జాతీయ ఆలయాల సదస్సులో సిఎం చంద్రబాబుకు జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం. చిత్రంలో మహారాష్ట్ర సిఎం ఫడ్నవిస్, గోవా సిఎం ప్రమోద్‌సావంత్ తదితరులు

**తిరుపతిరూరల్, ఫిబ్రవరి17 ప్రభాతవార్త:** భారతీయులు నివాసం ఉండే ప్రతి దేశంలోను బాలాజీ ఆలయాన్ని నిర్మించి, భారతీయులను ఆధ్యాత్మికత వైపు నడిపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. దేశంలోని ప్రతి రాష్ట్ర రాజధానిలో శ్రీవారి ఆలయాన్ని ఏర్పాటు చేయాలన్నారు. తిరుపతి వేదికగా మూడురోజుల అంతర్జాతీయ దేవాలయాల సదస్సు సోమవారం ప్రారంభమైంది. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర పడ్నవీస్, గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

అంతర్జాతీయ సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ఆధునిక పాలనతో విశ్వాసాన్ని మిళితంచేస్తూ, స్వీయ నిరంతర, సాంకేతికతతో నడిచే ఆలయ పర్యావరణ వ్యవస్థ గురించి వివరించారు. ఆలయ వారసత్వం, సాంకేతిక ఏకీకరణ, ఆలయ పర్యావరణ వ్యవస్థలో ఆర్థికాభివృద్ధికి సంబంధించిన ప్రాముఖ్యతను తెలిపారు. ఆలయ ఆర్థిక వ్యవస్థ, గ్లోబల్ హెరిటేజ్‌ను బలోపేతం చేయడంతో పాటు భారతదేశంలోని ఆలయ సంబంధిత కార్యకలాపాల ఆర్థిక విలువ రూ.6లక్షల కోట్ల రుపాయాలనితెలియజేసారు. దేవాలయాలలో పచ్చ >>2



సోమవారం కేంద్రమంత్రి గిరిరాజ్‌సింగ్‌తో భేటీ అయిన చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

## గ్లోబల్ టెక్స్‌టైల్ హబ్‌గా ఎపి

**రూ. 2వేల కోట్లతో 5 సంస్థల పెట్టుబడులు**
**15 వేల మందికి ఉపాధి అవకాశాలు**
**రాష్ట్రంలో 35 హస్తకళలకు కేంద్రం గుర్తింపు**
**త్వరలో పెట్టుబడిదారుల సదస్సు: మంత్రి సవిత**

**విజయవాడ, ఫిబ్రవరి 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ టెక్స్‌టైల్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ చేనేత, జౌళిశాఖ మంత్రి సవిత అన్నారు పెట్టుబడులను ఆకర్షించేందుకు, మౌలిక సదుపాయాలను ఆధునీకరించేందుకు, కళాకారులు పారిశ్రామికవేత్తలకు ఊతం అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. సోమవారం కొత్త ఢిల్లీ వేదికగా భారత్ టెక్స్ 2025 ముగింపు కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఆయా రాష్ట్రాల పెట్టుబడుదారులతో ఆమె మాట్లాడుతూ సిఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం టెక్స్‌టైల్ రంగ అభివృద్ధి కట్టుబడి ఉందన్నారు. టెక్స్‌టైల్ పాలసీ 2024- 2029 ద్వారా పెట్టుబడులను పెంచడం, ఉపాధి అవకాశాలను సృష్టించడం, వస్త్ర పరిశ్రమను బలోపేతం చేయడం ఉద్దేశంగా ఉందన్నారు. ఉత్పత్తిసామర్థ్యాన్ని పెంపొందించే పథకాలు, ఆర్థిక సహాయం, గ్లోబల్ >>2

## 20న ఢిల్లీ సిఎం ప్రమాణం

**రేపు జరగనున్న బిజెపి ఎల్పీ సమావేశం**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** ఢిల్లీ కాబోయే ముఖ్యమంత్రి ఎవరన్నది 20వ తేదీ తేలిపోతుందని బిజెపినేతలు జోరుగా చర్చించుకుంటున్నారు. వాస్తవానికి సోమవారం ఢిల్లీలో ఎన్నికైన బిజెపి ఎమ్మెల్యేలతో శాసనసభా పక్ష సమావేశం జరగాల్సి ఉంది. అయితే ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట, మృతులు, గాయాపాలయిన బాధితుల సంఘటన జరగడంతో సమావేశాన్ని 19వ తేదీకి వాయిదా వేసింది. ఇదేరోజు సిఎం ఎంపికతోపాటు కేబినెట్ కూర్పుపైనా ప్రకటనలుచేస్తారని చెపుతున్నారు. ఈలోపు మంగళవారం మరోసారి సిఎం అభ్యర్థి అంశంపైహైకమాండ్ కసరత్తులుచేస్తుంది. 19వ తేదీ జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా అధ్యక్షతన బిజెఎల్పీ సమావేశం జరుగుతుంది. ఆ భేటీలోనే సిఎం అభ్యర్థి పేరుప్రకటిస్తారని చెపుతున్నారు. కొత్తగా ఎన్నికైన బిజెపి ఎమ్మెల్యేలు సరాసరి లెఫ్టినెంట్ గవర్నర్ దగ్గకు వెళతారు. బిజెపి ఎల్పీనేత, కేబినెట్‌పేర్లు ఉన్న వివరాలు అందచేసి ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని అభ్యర్థిస్తారు. సిఎం అభ్యర్థి ఎంపికపై బిజెపి జాగ్రత్తగా వ్యవహరిస్తోంది.

అంతర్గతంగా పార్టీ చర్చలుజరిపింది. ఈలోపు ప్రధానిమోడీ విదేశీ పర్యటనకువెళ్లడంతో ఎంపిక ఆలస్యం కావడం, ఢిల్లీ రైల్వేస్టేషన్ విషాదంతో మరోసారి వాయిదాపడింది.19వ తేదీ సిఎల్పీ సమావేశానికి ఎమ్మెల్యేలతోపాటు పార్టీ జాతీయ కార్యదర్శులు కూడా హాజరవుతారు. బిజెపి పాలిత ప్రాంతాల్లో తరహాలోనే ఢిల్లీకి ఇద్దరు ఉప ముఖ్యమంత్రుల ప్రతిపాదనను అధిష్టానం సీరియస్‌గా పరిశీలిస్తోంది. 20వ తేదీ >>2

## వల్లభనేని కేసు: సత్యవర్ధన్ వాంగ్మూలం నమోదు చేసిన మేజిస్ట్రేట్

**విజయవాడ,ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** గన్నవరం టిడిపి ఆఫీస్‌పై దాడి కేసులో మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచేందుకు సత్యవర్ధన్‌ను విజయవాడ కోర్టుకు పటమట పోలీసులు తీసుకు వచ్చారు. మేజిస్ట్రేట్ ఎదుట సత్యవర్ధన్ 164 స్టేట్‌మెంట్‌ను పోలీసులు వీడియో రికార్డు చేయనున్నారు. గన్నవరం టిడిపి ఆఫీస్‌పై దాడి కేసులో పోలీసులకు సత్యవర్ధన్ ఫిర్యాదు చేశారు. అయితే ఈ ఫిర్యాదు వాపస్ తీసుకోవాలంటూ సత్యవర్ధన్‌కు వల్లభనేని వంశీ నుంచి బెదిరింపుల రావడంపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో సత్యవర్ధన్ వాంగ్మూలాన్ని మేజిస్ట్రేట్ ఎదుట పోలీసులు మరోసారి రికార్డు చేయనున్నారు.

ఈ కేసు వెనక్కి తీసుకోవాలంటూ సత్యవర్ధన్‌తో పాటు అతడి ఇంట్లోని వారిని వంశీ బెదిరింపులకు పాల్పడ్డారని ఆకోపణ అందుకు సంబంధించిన ఈ మొత్తం వ్యవహారంలో వల్లభనేని >>2

## రాజధాని అమరావతిలో మరో రూ.3578కోట్లతో టెండర్లు 2లో

**10లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో బంగ్లాలు అభివృద్ధి**

# కదులుతున్న కల్తీ నెయ్యి డొంక

**'మాజీ'లకు సిబిఐ నోటీసులు**
**నేటితో నిందితుల కస్టడీ పూర్తి**
**బెయిలు పిటిషన్ దాఖలుకు యత్నాలు**



**తిరుమల,ఫిబ్రవరి 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీకి స్వచ్ఛమైన ఆవునెయ్యి సరఫరా చేయాల్సిన టెండర్లు దక్కించుకున్న డైరీలు, కాంట్రాక్టర్‌లు కమీషన్లకు కక్కుర్తిపడి కల్తీనెయ్యి పంపిన కేసులో ఇప్పుడు కీలక మలుపుతిరుగుతోంది. ఇప్పటికే కల్తీనెయ్యి సరఫరాకు సంబంధించి పక్కా ఆధారాలు,రికార్డులు సేకరించిన సిబిఐ సిట్ బృందంలోని సిబిఐ జాయింట్ డైరెక్టర్ వీరేశ్‌ప్రభు, డిఐజి మురలీరాంభా నేతృత్వంలోని తిరుపతి అడిషనల్ ఎస్పీ వెంకట్రావు, డిఎస్పీలు, సిఐలు నలుగురు నిందితులను కస్టడీకి తీసుకుని విచారణ చేస్తున్నారు. నాల్గవరోజు సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు న్యాయవాదుల సమక్షంలో పాత్రధారులైన ఏఆర్ డైరీ యాజమాన్యం ఎండి రాజశేఖరన్‌తోబాటు సరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, పోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక) సిఇఒ అపూర్వ వినయ్‌కాంత్ చావ్డాలను పలు ప్రశ్నలతో సమాధానాలు రాబట్టారు. గత మూడురోజుల విచారణలోనే టిటిడికి నెయ్యి సరఫరా చేయడానికి టెండర్లలోపాల్గొనడం, నిబంధనలకు విరుద్ధంగా నెయ్యిని సరఫరాచేయడం, ఆఖరు రెండేళ్లలో నాణ్యతలేని కల్తీనెయ్యి సరఫరా చేశారని తేల్చారు. ఇందుకు గత పాలకమండలిలో ఇద్దరు పెద్దల పేర్లు నిందితులు వెల్లడించడంతో ఆ ఇద్దరిపై సిబిఐ సిట్ ఫోకస్ పెట్టింది. అసలు ఉత్తరాఖండ్‌లో ఉన్న డైరీ నుండి నెయ్యిసరఫరా చేయడానికి మూడేళ్లక్రిందట ఎలా అనుమతులిచ్చారు? దీనివెనుక ఎవరున్నారనేది తేల్చిన సిట్ అధికారులు తమిళనాడు ఏఆర్ డైరీపైనే ప్రత్యేక దృష్టి సారించి కీలకులను విచారణకు పిలవనున్నారు.

**ఆ ఇద్దరిలో తమిళనాడు మాజీనే కీలకమట!:**

టిటిడిలో సర్వంతానై చక్రం తిప్పిన ఓ కీలక వ్యక్తి నెయ్యిసరఫరాలో కూడా తనదైన పాత్ర పోషించారనేది ఇప్పుడు సిట్ చేతిలో ఉన్న ఆధారాలు. అంతేగాక తమిళనాడుకు చెందిన ఓ ప్రముఖ వ్యాపారవేత్త, మాజీ టిటిడి బోర్డు సభ్యుడి వ్యవహారంపై సిట్ అధికారులు పూర్తిస్థాయిలో సమాచారం రాబట్టారు. ఆయన ఆధ్వర్యంలోనే ఈ తతంగం మొత్తం నడిచిందని తెలుస్తోంది. నాల్గవరోజు కస్టడీలో ఉన్న ఆనలుగురు చెబుతున్న సమాధానాలకు సిట్ అధికారులు విస్తుబోయే విషయాలు బయటకు రావడంతో ఇప్పుడు ఇద్దరు >>2

## న్యాక్ లంచం కేసులో 10 మందికి బెయిలు నిరాకరణ

**సిబిఐ కోర్టు తీర్పు**

**విజయవాడ క్రైం,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:** కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్-ఎన్ఎఎసికి లంచం ఇచ్చినట్లుగా ఆరోపిస్తూ సిబిఐ అధికారులు నమోదు చేసిన కేసులో 10 మంది నిందితులకు బెయిలును నిరాకరిస్తూ విజయవాడ సిబిఐ కోర్టు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.పిటీషన్ లోని వివరాల ప్రకారం గుంటూరుకు చెందిన కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్‌కు చెందిన కెఎల్‌ఇఎఫ్ వైస్ ఛాన్సలర్ జిపి సారథి వర్మ, యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ కోనేరు రాజా హరీన్,కెఎల్‌యు హైదరాబాద్ క్యాంపస్ డైరెక్టర్ ఎ.రామకృష్ణ,న్యాక్ మాజీ డిప్యూటీ అడ్వైజర్ ఎల్.మంజునాథరావు, ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ (ఐక్యూఎసి-నాక్) డైరెక్టర్ ఎం.హనుమంతప్ప,కమిటీ సభ్యులు సమరేంద్రనాథ్ సాహా,చైర్మన్ సమరేంద్రనాథ్ సహాతో పాటు పలువురిని నిందితులిగా సిబిఐ చేర్చింది. ఈ కేసులో ఇప్పటి వరకు అరెస్ట్ అయిన వారిలో రాజేష్ సింగ్ పవార్,మానస్‌కుమార్ మిశ్రా, గాయత్రి దేవారాజా, బులు మహారాణా కూడ ఉన్నారు.తమకు బెయిలును మంజూరు చేయాల్సిందిగా కోరుతూ సిబిఐ కోర్టులో పై నిందితులు పిటీషన్‌ను దాఖలు చేశారు. సిబిఐ నమోదు చేసిన కేసు వివరాల ప్రకారం గుంటూరు జిల్లా లోని వడ్డేశ్వరంలో ఉన్న డీమ్డ్ టు బి యూనివర్సిటీ అయిన కెఎల్ఇఎఫ్, ఎన్ఎఎసి ద్వారా ఎ++ గ్రేడ్‌లో గుర్తింపు పొందింది. 2024 నుండి 2029 కాలానికి ఎన్ఎఎసి ద్వారా తిరిగి గుర్తింపు పొందేందుకు విశ్వవిద్యాలయ ఆఫీసు బేరర్లు నగదు,ఎలక్ట్రానిక్ పరికరాలు,బంగారు ఆభరణాలను ఆఫర్ చేసినట్లు దాంతో >>2

18-2Pg3exHMNWJQEKCB.qxd:18-2Pg3exHMNWJQEKCB.qxd 18/02/25 11:34 PM Page 1





శ్రీశైలం బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబును ఆహ్వానిస్తున్న భ్రమరాంభ మల్లికార్జున స్వామి ఆలయ ఇఒ ఎం.శ్రీనివాసరావు, పండితులు, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

# మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలకు రండి

**విజయవాడ.ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీశైలభ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవాలయంలో ఈనెల 19 నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మొదలుకానున్నాయి. బ్రహ్మోత్సవాల కోసం దేవాలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానం అందించారు దేవాలయ అధికారులు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును భ్రమరాంభ మల్లికార్జున స్వామి ఆలయ ఇఒ ఎం.శ్రీనివాసరావు, పండితులు, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆహ్వానించారు. శ్రీశైలం మహాక్షేత్రంలో ఈనెల 19వ తేదీ నుంచి మార్చి 1 వరకు మహోత్సవాలు జరుగుతున్నాయని సీఎంకు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు రావాలని సీఎం చంద్రబాబును ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎంకు ఆలయ పండితులు స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందించి ఆశీర్వదించారు.

# విద్యావంతుల ప్రయోజనాలకు కృషి: మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యావంతుల ప్రయోజనాలకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పర్యాటక, సాంస్కృతిక మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.విద్యారంగంలో సాంకేతిక విజ్ఞానం పెంచుతుందన్నారు. ఐటి .కృత్రిమ మేధో(ఎఐ)ని అభివృద్ధి చేస్తోందన్నారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. విజయవాడలో కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కి మద్దతుగా మంత్రి నాదెండ్ల మనోహర్




సభలో ప్రసంగిస్తున్న మంత్రి కందుల దుర్గేష్

ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న జనసేన ఆత్మీయ సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొని ప్రసంగించారు. పట్టభద్రులైన యువత తమ తొలి ప్రాధాన్యత ఓటును కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కి వేసేలా అవగాహన కల్పించాలని కూటమి శ్రేణులకు మంత్రి దుర్గేష్ దిశానిర్దేశం చేసారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించుకుంటే యువత భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తారన్నారు.

ఈ కార్యక్రమంలో పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, జనసేన నాయకులు సామినేని ఉదయభాను, కిలారు రోశయ్య, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద ఘటనపై మంత్రి దుర్గేష్ దిగ్భ్రాంతి

**విజయవాడ,ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయ కూలీ పనులకు వెళ్తూ దురదృష్టవశాత్తు గుంటూరుజిల్లా నారాకోడూరు-బుడంపాడు గ్రామాల మధ్య రోడ్డు ప్రమాదంలో ముగ్గురు కూలీలు దుర్మరణంచెందిన ఘటన కలచి వేసిందని జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి కందుల దుర్గేష్ విచారం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం ప్రమాదవార్త తెలిసిన వెంటనే జిల్లా అధికారులతో మంత్రి దుర్గేష్ ఫోన్లో మాట్లాడి వివరాలు ఆరాతీశారు. అనంతరం జీజీహెచ్‌లో క్షతగాత్రులకు మెరుగైనవైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం తరపునఆదుకుంటామన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కూలీల కుటుంబాలకు మంత్రి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# రాష్ట్ర సైనిక్ సంక్షేమశాఖకు స్కోచ్ గోల్డ్ అవార్డు

**విజయవాడ. ఫిబ్రవరి 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ ప్రతిష్ఠాత్మక స్కోచ్ గోల్డ్ అవార్డును గెలుచుకుంది. ఇండియాలో ఏ రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ డిపార్టుమెంట్‌కు దక్కని గౌరవం రాష్ట్ర సైనిక సంక్షేమ విభాగం



స్కోచ్‌గోల్డ్ అవార్డుతో ఏపీ సైనిక్ వెల్ఫేర్‌డైరెక్టర్ బ్రిగేడియర్ వి. వెంకట్ రెడ్డి తదితరులు

దక్కించుకుంది. స్కోచ్ అవార్డు కమిటీ ఆహ్వానం మేరకు ఏపీ సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకట్ రెడ్డి న్యూఢిల్లీ ఇండియా హాబిటేట్ సెంటర్‌లో స్కోచ్ అవార్డు కమిటీ చైర్మన్ సమీర్ కొచ్చర్‌చే ఈ అవార్డును అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖలో మాజీ సైనికులు, యుద్ధ వీరుల వీర మాతలు, వీర నారీలు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం, ఉపాధి, పునరావాసం , ఈగవర్నెన్స్, పబ్లిక్ గ్రీవెన్స్‌ను త్వరిత గతిన పరిష్కరించడం, ఇన్నోవేటివ్ ఇనీషియేటివ్స్ తదితర అంశాల్లో స్కోచ్ గోల్డ్ అవార్డు జ్యూరీ కమిటీ అవార్డు కోసం పోటీ పడిన అన్ని రాష్ట్రాల సైనిక సంక్షేమ శాఖల పనితీరును సునిశిత పరిశీలన చేసి ప్రతిష్ఠాత్మక స్కోచ్ గోల్డ్ అవార్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ కు అందించారు. స్కోచ్ గోల్డ్ అవార్డు ను గెలుచుకున్న ఏపీ సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకట్ రెడ్డి, అధికారులను రాష్ట్ర హోమ్, సైనిక సంక్షేమశాఖ మంత్రి వంగలపూడి అనిత, కేంద్ర ప్రభుత్వ మాజీ సైనికుల సంక్షేమ శాఖ కార్యదర్శి డా. నితెన్‌చంద్ర, కేంద్రీయ సైనిక్ బోర్డ్‌సెక్రటరీ బ్రిగేడియర్ డి ఎస్ బసేరా, రాష్ట్రహోమ్ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజీత్ అభినందించారు. సోమవారం విజయవాడ మొగల్రాజపురంలో ఉన్న రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో కలిసి స్కోచ్ గోల్డ్ అవార్డు గెలుపు ఆనందాన్ని డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకట్ రెడ్డి పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టరేట్ కార్యాలయ సహాయ సంచాలకులు కెప్టెన్ డా. సత్యప్రసాద్, అధికారులు బాలాజీ, భక్తవత్సల రెడ్డి, అనంతపురం ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ అధికారి, డిప్యూటీ డైరెక్టర్ పి.తిమ్మప్ప, అధికారులు శిఖామణి, భానుప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలి

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలి: హోంమంత్రి అనిత

**తిరుమల,ఫిబ్రవరి 17ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలో అంతా మంచి జరుగుతోందని, ప్రజలు అన్ని విధాలా అభివృద్ధి చెందేలా పథకాలు అమలుచేస్తున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామి అనుగ్రహంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయురారోగ్యాలతో ఉండాలని, స్వామివారిని వేడుకున్నట్లు చెప్పారు. తిరుమలలో భక్తులకు సౌకర్యాలు మెరుగపడ్డాయని, గతంలో కంటే స్వామివారి దర్శనం కూడా సంతోషంగా చేసుకునేలా టిటిడి అధికారులు చూస్తున్నారన్నారు. శ్రీకాళహస్తిస్వామి బ్రహ్మోత్సవాలను కూడా ఆలయ అధికారులు ప్రశాంతంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని సూచించడం జరిగిందన్నారు.

సోమవారం ఉదయం ఆమె విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవారిని దర్శించుకుని తీర్థప్ర సాదాలు అందుకున్నారు. హోంమంత్రితో బాటు తిరుమల అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్,సిఐ విజయకుమార్ ఉన్నారు.

# కులగణనలో దేశంలోనే తెలంగాణ రోల్‌మోడల్

## 42శాతం బలహీనవర్గాలకు రిజర్వేషన్ చట్టబద్దత తీసుకువస్తాం: తెలంగాణ మంత్రి పొన్నంప్రభాకర్



**తిరుమల,ఫిబ్రవరి 17ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే రోల్‌మోడల్‌గా కులగణన తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, బలహీనవర్గాల వారికి రాజకీయంగా, విద్యపరంగా అవకాశాలు లభిస్తాయని తెలంగాణామంత్రి పొన్నంప్రభాకర్ తెలిపారు. కులగణనతో 42శాతం బలహీనవర్గాల వారికి రిజర్వేషన్ కల్పించే విషయంపై చట్టబద్దత తీసుకువస్తామన్నారు. దీనిపై చట్టంచేసి కేంద్రప్రభుత్వానికి పంపుతామని, కేంద్రమంత్రివర్గం ఆమోదించి చట్టం చేయాలని ఆయన కోరారు. మార్గ దర్శకాలతో కులగణన చేయడం వల్ల బలహీ నవర్గాల వారికి అన్ని విధాలా మంచి జరుగుతుందన్నారు. కులగణన ప్రయోజనాలను మరింతగా వర్తింపజేసేలా కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని కూడా వేడుకున్నట్లు తెలిపారు. కేంద్రప్రభుత్వం సానుకూలంగానే స్పందించి చట్టబద్దతకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల్లోని ప్రజలకు అంతా మంచిజరగాలని, మరో పదేళ్ల తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మరిన్ని మంచి పనులు చేస్తుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుపై ప్రజలు కూడా సంతోషంగా ఉన్నారని పొన్నం తెలిపారు. సోమవారం ఉదయం ఆయన తిరుమలల విఐపి బ్రేక్‌లో అనుచరులతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. ఆనందనిలయంలో కొలువైన శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.



రైల్వే జీఎం జైన్ నుంచి మ్యాన్ ఆఫ్ ది మంథ్ అవార్డు అందుకుంటున్న సిబ్బంది


# రైలు ప్రయాణికుల భద్రతకే తొలి ప్రాధాన్యం

## మ్యాన్ ఆఫ్ ది మంథ్ అవార్డుల ప్రదానోత్సవంలో జిఎం జైన్

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:** ప్రస్తుతం జరుగుతున్న మహా కుంభమేళాకు వెళ్లే యాత్రికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికుల భద్రతకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఆజ్ఞాపించారు. రైల్వే జోనల్ ప్రధాన కార్యాలయమైన రైల్ నిలయంలో జరిగిన భద్రతా సమీక్ష సమావేశంలో అదనపు జీఎం నీరజ్ అగర్వాల్‌తో కలిసి జోన్‌లో జరుగుతున్న రైల్వే పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల భద్రతా నిమిత్తం అన్ని ప్రధాన రైల్వే స్టేషన్లలో మార్గదర్శకాలు అందించేందుకు మరికొంత మంది సిబ్బందిని నియమించుకోవాలని ఆయన సంబంధిత ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ ఏడాది జనవరి మాసంలో జోన్ పరిధిలో వివిధ ప్రాంతాలలో భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించేందుకు కృషి చేసిన విజయవాడ డివిజన్, రాజమండ్రికి చెందిన సీనియర్ ట్రైన్ మేనేజర్లు సత్యనారాయణ,పైలా ఈశ్వర్‌రావు,కొవ్వూరుకు చెందిన ట్రాక్ మెయింటెనర్ మధు, గుంతకల్లు డివిజన్ రెడ్డి పల్లికి చెందిన ట్రాక్ మెయింటెనర్ ప్రిన్స్ కుమార్,గుంతకల్లుకు చెందిన లోకో పైలట్ ఆర్ నాగేశ్వర్ రావు,గూళ్య పాలెంకు చెందిన స్టేషన్ మాస్టర్ కుందన్ కుమార్,నాందేడ్ డివిజన్ హింగోలీ దక్కన్‌కు చెందిన ట్రాక్ మెయింటెనర్ దత్త మహాదేవ,నాందేడ్‌లో లోకో పైలట్‌గా పనిచేస్తున్న యండి మొహర్రమ్ హుస్సేన్‌లకు జీఎం జైన్ మ్యాన్ ఆఫ్ ది మంథ్ అవార్డులను ప్రధానం చేశారు. విపత్కర పరిస్థితులను నివారించడంలో విధి పట్ల అప్రమత్తత,అంకితభావంతో చూపిన సిబ్బందికి ఎంప్లాయ్ ఆఫ్ ది మంథ్ అవార్డులను ప్రధానం చేశారు. అన్ని ఈ సమావేశంలో జోన్‌కు చెందిన ఆయా కీలక విభాగాలకు చెందిన ప్రధాన అధికారులతో పాటు హైదరాబాద్,సికింద్రాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ లకు చెందిన డిఆర్ఎంలు, డివిజన్‌లకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

# అన్ని విధాలా సహకరిస్తాం

## నవీముంబైలో శ్రీవారి ఆలయనిర్మాణం పనులపై ఆ రాష్ట్ర సిఎం పడ్నవీస్



**తిరుమల,ఫిబ్రవరి 17ప్రభాతవార్తప్రతినిధి:** మహారాష్ట్రప్రజలకు శ్రీవేంకటేశ్వరస్వామి సేవలను చేరువచేయడానికి, స్వామివారి దర్శన భాగ్యం కల్పించేందుకు వీలుగా నవీముంబైలో నిర్మాణంలో ఉన్న స్వామివారి ఆలయానికి అన్ని విధాలా సహకరిస్తామని ముఖ్యమంత్రి దేవేంద్రఫడ్నీవీస్ తెలిపారు. నవీముంబైలో ఆలయాన్ని నిర్మించే విషయంలో ఎలాంటి సహాయసహకారాలైనా అద్దిస్తామన్నారు. తిరుపతిలో ప్రారంభమైన ఆలయాల అభివృద్ధి ఎక్స్‌ఫో సదస్సులో పాల్గొనేందుకు ముందుగా సోమవారం మధ్యాహ్నం మహారాష్ట్ర సిఎం పడ్నవీస్ తిరుమలకు వచ్చారు. టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, సౌరభ్‌హెచ్‌బోరా స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. ఆనందనిలయంలోని శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పద్మావతి అతిధిగృహంలో ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చౌదరి, బోర్డుసభ్యులతో కలసి సిఎం పడ్నవీస్‌తో ఆలయ నిర్మాణంపై చర్చించారు.



## దుర్గమ్మ భక్తులకు వాట్సప్ సేవలు: ఇఓ కె రామచంద్రమోహన్

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** దుర్గమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఇకపై వాట్సప్ 9441820717 ద్వారా గ్రీవెన్స్/ఫీడ్‌బ్యాక్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చినట్లు ఇఓ కె రామచంద్రమోహన్ వెల్లడించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి వారివద్ద సలహాలు, సూచనలు స్వీకరిస్తామన్నారు. అదేవిధంగా భక్తులకు ఏవైనా ఫిర్యాదులుంటే వాట్సప్‌ద్వారా ఫిర్యాదు చేస్తే ఆ ఫిర్యాదు వెంటనే సంబంధిత అధికారికి పంపిస్తామని, భక్తులకు వారి ఫిర్యాదుకు సంబంధించిన తాము తీసుకున్న చర్యలు కూడావివరస్తామన్నారు.దీనిద్వారా భక్తులకు పారదర్శకమైన సేవలందిస్తామని ఇఓ వెల్లడించారు.

# తిరుమల సమాచారం

## ఆన్‌లైన్‌లో నేడు మేనెల ఆర్జితసేవ టిక్కెట్లు

### నేడు ఎలక్ట్రానిక్ డిప్, 21న ఆర్జితసేవా టిక్కెట్లు

**తిరుమల,ఫిబ్రవరి 17ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న మే నెలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, ఆర్జితసేవలకు సంబంధించిన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. మే నెల ఆర్జిత సేవాటిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్‌లో నేడు మంగళ వారం ఉదయం 10గంటలకు విడుదల చేస్తుండగా 20వతేదీ వంకు బుక్‌చేసుకునే సదుపాయం ఉంది. 22వతేదీ మధ్యాహ్నం 12గంటల లోపు లక్కీడిప్‌ద్వారా టిక్కెట్లు పొందిన భక్తులు నగదు చెల్లించి టిక్కెట్లు అందుకోవచ్చు. ఇక ఆర్జితసేవా కల్యాణం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవల టిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 21వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. వర్చువల్ సేవల టిక్కెట్లు 21న మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తారు. అంగప్రదక్షణ టోకెన్లను 22వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు కోటా 24వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తారు. ఇదిలా ఉండగా శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైతన్‌లో 22వతేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తారు. దివ్యాంగులు,వృద్ధుల కోటా 22న మద్యాహ్నం 3గంటలకు విడుదలచేస్తారు. భక్తులు ఈ టిక్కెట్లను ఆన్‌లైన్‌లో టిటిదేవస్థానమ్స్. ఎపి. జిఒవి,ఇన్ వెబ్‌సైట్‌లోమాత్రమే బుక్‌చేసు కోవాలని టిటిడి కోరింది.

## ఉపమాక ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

### హోంమంత్రి అనితకు టిటిడి ఛైర్మన్ నాయుడు హామీ



**తిరుమల,ఫిబ్రవరి 17ప్రభాతవార్తప్రతినిధి:** అనకాపల్లిజిల్లా నక్కపల్లి మండలం ఉపమాక శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని, ఇందుకు అవసరమైన చర్యలు చేపడతామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. ఐదు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అత్యంత ప్రాశస్త్యంగల ఆలయాన్ని 2017వ సంవత్సరంలోనే టిటిడికి అప్పగించడం జరిగిందన్నారు. ఈ ఆలయాన్ని ఇప్పటివరకు కొంతవరకు అభివృద్ధి చేయలేదని, ఆలయానికి పూర్వవైభవం తీసుకురావాలని హోంమంత్రి అనిత ఛైర్మన్ నాయుడును కలసి కోరారు. ఈ సందర్భంగా ఆయన సానుకూలంగా స్పందించి, ఆలయ అభివృద్ధికి తగిన చర్యలు చేపడతామని ఆమెకు తెలిపారు. సోమవారం ఉదయం ఆమె శ్రీవారిని దర్శించుకుని అనంతరం తిరుమలలోనే ఉన్న ఛైర్మన్ నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఉపమాక ఆలయ అభివృద్ధిపై చర్చించారు. ఈ సమావేశంలో టిటిడి ఇఒ శ్యామలరావు, బోర్డుసభ్యులు ఎంఎస్‌రాజు, టిటిడి సిఇ సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు భారీ విరాళం

### రూ.11కోట్లు అందజేసిన దాత



**తిరుమల,ఫిబ్రవరి 17ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా శుచిగా అన్నప్రసాదాలు అందిస్తున్న అన్నప్రసాదం ట్రస్ట్‌కు దాతలు విరాళాలిస్తున్నారు.సోమవారం ఉదయం ముంబైయునో ఫ్యామిలీట్రస్ట్‌కు చెందిన తుషార్‌కుమార్ దాత కుటుంబంతో కలసి 11కోట్లు రూపాయలు భారీ విరాళాలను అన్నప్రసాదం ట్రస్ట్‌కు ఇచ్చారు. ఈ విరాళాల డిడిలను టిటిడి అదనపు ఇఒ శ్యామలరావుకు అందజేశారు. ఈసందర్భంగా దాతను అదనపు ఇఒ అభినందించారు.

## వెంకన్న ఆశీస్సులందుకున్న సంయమేంద్రస్వామి



**తిరుమల,ఫిబ్రవరి 17ప్రభాతవార్తప్రతినిధి:** కాశీమఠం పీఠాధిపతి సంయమేంద్రతీర్థస్వామి సోమవారం ఉదయం శిష్యులతో కలసి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆయన ఉదయం ఆలయాం వద్దకు రాగానే టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ స్వామివారి దర్శనం చేయించారు. వేదాశీర్వచనం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆలయాల పవిత్రతకు మరింత దోహదం

### తిరుపతిలో అంతర్జాతీయ ఆలయాల ఎక్స్‌ఫో సదస్సు అద్భుతమన్న గోవా సిఎం సావంత్

**తిరుమల, ఫిబ్రవరి 17ప్రభాత వార్తప్రతి నిధి:** పుణ్య క్షేత్రం తిరుపతినగరంలో ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు సంకల్పంతో అంతర్జాతీయ దేవాలయాల ఎక్స్‌ఫో సదస్సు జరగడం శుభ పరిణామమని గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమో ద్‌సావంత్ తెలిపారు. దేవాలయాలను అన్ని విధాలా అభివృద్ధిచేయడంతోబాటు హిందూ సమాజాన్ని మరింత మేలుకొలుపేం దుకు దోహదం చేస్తుందన్నారు. సోమవారం మధ్యాహ్నం తిరుమలకు వచ్చిన ఆయన ఆలయం లోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమలలో భక్తులకు కల్పించిన సౌకర్యాలు, వసతి సదుపాయాలు బావున్నాయని అభినందించారు.



**నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్**
రాజేంద్రనగర్, హైదరాబాద్-500030, తెలంగాణ, ఇండియా
టెలిఫోన్: 91 40-24015374, టెలి-ఫ్యాక్స్: 91 40-24015346
ఇ-మెయిల్: niphm@nic.in, http://niphm.gov.in

**ప్రకటన నం. 01/2025**

NIPHM, ఒక (1) **మెషీన్ మైండర్** యొక్క గ్రూప్ C పోస్ట్ కొరకు ప్రత్యక్ష / డిప్యుటేషన్ ప్రాతిపదిక క్రింద, 7వ CPC యొక్క పే లెవెల్ 4లో రిజర్వ్‌డు కాని కేటగిరీలో దరఖాస్తు కోరుతోంది. ఉద్యోగం యొక్క అర్హతా వివరాలు ఈ క్రింది విధంగా:-

**ఆవశ్యకమైన విద్యార్హతలు మరియు అనుభవం:**

3 సం॥ల పాలిటెక్నిక్ డిప్లొమా లేదా హైయర్ (గుర్తింపు పొందిన సంస్థ నుండి) మరియు కనీసం ఒక సర్టిఫికేషన్‌లు (CCNP/CCIE/CCNA)తో మరియు ఆడియో విజువల్ సెట్ అప్, వీడియో కాన్ఫరెన్స్ సెట్ అప్, నెట్‌వర్క్ మరియు సిస్టమ్ ట్రబుల్ షూటింగ్ మరియు పెర్ఫార్మెన్స్ ఆప్టిమైజేషన్ వంటి కమ్యూనికేషన్ ఎక్విప్‌మెంట్ ట్రబుల్ షూటింగ్ మరియు నిర్వహణలో కనీసం 5 సంవత్సరాల అనుభవంతోసహా.

లేదా

బాచిలర్స్ ఇన్ ఇంజనీరింగ్ / MCA లేదా హైయర్ (గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుండి) మరియు కనీసం ఒక సర్టిఫికేషన్‌లు (CCNP/CCIE/CCNA) ఆడియో విజువల్ సెట్ అప్, వీడియో కన్ఫరెన్స్ సెట్ అప్ నెట్‌వర్క్ మరియు సిస్టమ్ ట్రబుల్ షూటింగ్ మరియు పెర్మాఫార్మెన్స్ ఆప్టిమైజేషన్ వంటి కమ్యూనికేషన్ ఎక్విప్‌మెంట్ నిర్వహణ మరియు ట్రబుల్ షూటింగ్‌లో కనీసం 2 సంవత్సరాల అనుభవంతోసహా.

నిర్దేశిత నమూనాలో దరఖాస్తులు, సీల్డ్ కవర్‌పై "................ ఉద్యోగానికి దరఖాస్తు" అని వ్రాసి, హార్డ్ కాపీలో రిజిస్ట్రార్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్, రాజేంద్రనగర్, హైదరాబాద్-500030 తెలంగాణకు అందేటట్టుగా పంపవలెను.

**దరఖాస్తు స్వీకరణకు చివరి తేదీ వార్తాపత్రికలో ప్రకటన ప్రచురణ యొక్క తేదీ నుండి 21 రోజులు.** సవివరమైన విద్యార్హతలు, అనుభవం, వయస్సు మరియు ఇతర యోగ్యతా ప్రమాణాలు, సిలబస్, ఉద్యోగాల విధులు వగైరా దరఖాస్తు నమూనాతోసహా వెబ్ **http://niphm.gov.in/Recruit.html** నుండి పొందవచ్చును.

సం/-
రిజిస్ట్రార్

CBC 01379/11/0004/2425

వార్త

శారీరకంగా కానీ, మానసికంగా కానీ, నైతికంగా కానీ, ఆధ్యాత్మికంగా కానీ ఏ విధంగా కూడా బలహీనత పనికిరాదు.

-సోక్రటీస్

# అనుభవరాహిత్యమే!

మరో తొక్కిసలాట దుర్ఘటన మానవ హృదయాలను కలవరపరుస్తోంది. తొక్కిసలాటల పరంపరలో కుంభమేళాకు లేదా కొన్ని పర్వదినాలకు లేదా దేవాలయ సందర్శనల సందర్భంగా జరిగిన విషాద ఉదంతాల్లో నలిగిపోయిన వారు, మృతి చెందిన వారు సైతం భక్తులే. పుణ్యమొస్తుందనో, పాప ప్రక్షాళన జరుగుతుందనో ఆశపడతారు. విన్నదే తడవుగా పుణ్యక్షేత్రాలకు పయనమౌతారు. మొన్నా మధ్య ముక్కోటి ఏకాదశి నాడు శ్రీవారిని ఉత్తరద్వార దర్శనం చేసుకోవాలన్న ప్రయత్నంలో గందరగోళానికి గురైన ఘటనలో తొక్కిసలాటకు గురై ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. పరిమితిని మించి కిక్కిరిసిన జనంతో ఉండే ప్రతిచోటా రద్దీ వలన కలిగే పర్యవసానాలు కూడా ఇలాగే ఉంటాయి. ఇందుకు తగినజాగ్రత్తలు తీసుకోవడమే తక్షణ కర్తవ్యం. సరైన ఏర్పాట్లు మార్గదర్శనం లేకపోవడం వల్లనే వీటిని మానవ తప్పిదమనే అనాలి. న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో శనివారం రాత్రి జరిగిన తొక్కిసలాటలో 18 మంది మరణించారు. వారిలో 14 మంది మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నారు. దుర్ఘటన జరిగిన సమయాల్లో ఏం జరిగింది? ఎలా జరిగింది? అన్న అంశాలను క్రోడీకరించుకుంటే 'మానవ తప్పిదం' వల్లనేనని అర్థమవుతుంది. ప్రయాగ్‌రాజ్‌కు కుంభమేళా త్రివేణి సంగమ స్నానాల కోసం వెళ్లే భక్తులు అతి తక్కువ సమయంలో రెండు సార్లు తొక్కిసలాటకు గురయ్యారు. ఈసారి కుంభమేళాకు వెళ్లే భక్తుల కోసం రైల్వేశాఖ న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో ప్రత్యేక రైళ్లను ఏర్పాటుచేసింది. 12వ ప్లాట్‌ఫారంమీదకు రైలు వస్తోందంటే వారంతాఅదే ప్లాట్‌ఫారం మీద బండి కోసం వేచిఉన్నారు. కాస్సేపట్లో బండి స్టేషన్‌లోకి వస్తుందనగా ఆ ఎక్స్‌ప్రెస్ రైలు 16వ ప్లాట్‌ఫారం మీదకు వస్తోందని రైలు స్టేషన్‌లో ఎనౌన్స్‌మెంట్ రాగానే ఈ ప్లాట్‌ఫారం మీద ఉన్నవారు మరో ప్లాట్‌ఫారం మీదకు తమ లగేజితో పరుగులు తీశారు. అక్కడే ఉన్న ఎస్కలేటర్‌ల మీదకు ఎక్కే సమయంలో తోపులాట జరిగింది. పరిమితికిమించి ఎక్కిన జనానికి అవిచాలక చాలా మంది భక్తులు కింద పడి పోయారు. మిగిలిన వారంతా వారి మీద పడిపోయారు. ఏ ట్రైన్ ఏ ప్లాట్‌ఫారం మీదకు వస్తుందో ముందే ప్రకటించి మళ్లీ 'తూచ్' అని మరో ప్లాట్‌ఫారం నంబరు ప్రకటిస్తే జరిగేదిదే. 'తొక్కిసలాట' జరిగిన ప్రతి ఉదంతమూ ఓ గుణపాఠంగా నేర్చుకోవలసిన ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు మృతులకు పరిహారాలు ప్రకటించి చేతులుదులు పుకోవడం సాధారణమైపోయింది. కుంభ మేళాస్నానాలకు వెళ్తుండగా చీకట్లో సాటి ప్రయాణికులను చూడకపోవడంతో జరిగిన తొక్కిసలాటలో కనీసం 8 మంది చనిపోయారన్న విషయం తెలిసిందే. అదోరకం అనుభవం, ఫలానా సంగం రేవులో స్నానం చేస్తేనే పుణ్యఫలం అని తప్పుడు అర్థం వచ్చే ప్రవచనాలను విన్న ఎంతో మంది భక్తులు అక్కడికే వెళ్లారు. అదే తొక్కిసలాటకు కారణమైంది. ఇప్పుడు న్యూఢిల్లీ స్టేషన్‌లో జరిగిన దుర్ఘటన లాంటిదే. ఇదే రైల్వే స్టేషన్‌లో 2004 నవంబరు 13న జరిగిన ప్రమాదంలో నలుగురు చనిపోయారు. కారణం కూడా ఒకటే. ఛాత్‌పూజ్ కోసం బీహార్ వెళ్లే రైలు కోసం ప్లాట్‌ఫారమ్ మీద ఎదురు చూస్తుండగా ఆ రైలు మరో ప్లాట్‌ఫారం మీదకు రానున్నట్లు తెలిసి ఒకేసారిగా ఎక్కువ మంది ప్రయాణీకులు ప్లాట్‌ఫారం మారే సమయంలో జీవర్ బ్రిడ్జిమీద తొక్కిసలాట జరిగి అసువులు బాసారు. తాజాగా న్యూఢిల్లీలో రైల్వేస్టేషన్ దుర్ఘటనలో సమయా నికి ఆలస్యంగా నడుస్తున్న స్వతంత్ర సేనాని ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్ రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఎక్కాల్సిన ప్రయాణికులు కూడా ప్లాట్‌ఫారమ్‌పై పడిగాపులు పడికూర్చున్నారు. రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాటల ఘటనలో ఇదే మొదటిసారి కాదు. కానీ అధికారులు ప్రయాణికుల రద్దీ ఎక్కువైనప్పుడు తీసుకునే జాగ్రత్తల విషయంలో గత అనుభవాలను పరిగణనలోకి తీసుకోకపోవడమే. గతంలోనూ రైలు ప్రయాణికులెందరో తొక్కిసలాటల కారణంగా మృతిచెందిన వైనాలు ఎక్కువే. అంబులెన్సులు, అగ్ని మాపకదళాలు రంగంలోకి దిగినా ప్రయాణీకులను సజీ వంగా రక్షించలేకపోయారు. 2017 సెప్టెంబరు 29న మహారాష్ట్ర ముంబయిలోని ఎల్ఫిన్‌స్టోన్ స్టేషన్‌లో జరిగిన ప్రమాదంలో 22 మంది మృతిచెందారు. ఫుట్‌ఓవర్ బ్రిడ్జిమిద తొక్కిసలాట జరిగింది. 2013 కుంభమేళా సందర్భంగా అలహాబాద్ రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో 36మంది మృతిచెందారు. అది కూడా మౌని అమా వాస్య రోజున స్నానాలుచేసి తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం జరిగింది. ఒకేసారి ఎక్కువమంది రైల్వే స్టేషన్ కు చేరుకోవడం ఆలస్యమైన రైళ్లు కూడా వివిధ ప్లాట్‌ఫారమ్‌ల మిద నిలిచిఉండడం లేదా ఆలస్యంగా రావడంవంటి సమస్యవలన ప్రయాణికుల రద్దీ ఎక్కువ కావడమే కారణమే. 2007 అక్టోబరు 3న మొగల్ సరాయ్ జంక్షన్ రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కి సలాటలో 14 మంది మహిళలు మృతి చెందారు. పై ఉదహరించిన 8 రైలు ప్రమాదాలూ ఒకే కోవకు చెందినవి. అన్నీ ఉత్తర ప్రదేశ్‌లోని రైల్వేస్టేషన్‌లలో పర్వదినాలకు వచ్చి వెళ్లే ప్రయాణికుల తొక్కిసలాటల్లో విషాదాలే. కాగా ఆయా తొక్కిసలాటలలో తెలుసుకున్న అనుభవా లేమీ రైల్వేశాఖ వంటబట్టించుకున్నట్లులేదు. మళ్లీమళ్లీ తొక్కిసలాట ప్రమాదాలు జరగకుండా తీసుకున్న చర్య లేవీ కానరావడం లేదు. ఇకనైనా ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన, రైల్వే ఉన్నతాధికారుల మీద ఉంది. అంతిమంగా ఇలాంటి ప్రమాదాలకు బాధ్యత వహించాల్సింది రైల్వేశాఖయే!

మనిషి పరిపూర్ణత అతని ఆస్తులలో ఉండదు. అతని స్వభావంలో ఉంటుంది.



మహాత్మాగాంధీ

మాట్లాడిన మాట, వదిలిన బాణం, జరిగిన కాలం, వదులుకున్న అవకాశం, ఈ నాలుగు వెనక్కిరావు.



ప్లినీ

## ప్రజావాక్కు



### ర్యాగింగ్‌ని పూర్తిగా అరికట్టాలి

2001వ సంవత్సరంలో సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా ర్యాగింగ్‌ని నిషేధించింది. కానీ ఈమధ్యనే కేరళ రాష్ట్రం కొట్టాయంలోని ప్రభుత్వ నర్సింగ్‌కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులపై సీనియర్ విద్యార్థులుర్యాగింగ్ చేశారు. హాస్టల్ గదుల్లో వివస్త్రలను చేసి, ప్రైవేటు భాగాలపై గాయాలు కలిగించడానికి డంబెల్స్ ఉపయోగించి తీవ్రమైన శారీరక వేధింపులకు గురిచేసి క్రూరంగా హింసించారు. ఈ విషయం విన్న ప్రజలందరూ ఒక్కసారిగా తుళ్లిపడ్డారు. క్యాంపస్లలో ర్యాగింగ్‌కేసుల పెరుగుదల సమస్యను పరిష్కరించడానికి యు.జి.సి ఉన్నత విద్యాసంస్థల్లో ర్యాగింగ్ ముప్పును అరికట్టడానికి కొన్ని నిబంధనలను 2009వ సంవత్సరంలో తీసుకువచ్చింది. ర్యాగింగ్లలకు పాల్పడే వ్యక్తులపై వెనువెంటనే చర్యలు తీసుకొని అలాగే ర్యాగింగ్లలను అరికట్టడంలో విఫలమైన విద్యాసంస్థలపై సాధ్యమయ్యే చర్యలను ఆయా రాష్ట్రప్రభుత్వాలుతీసుకొనే విధంగా, కేంద్రప్రభుత్వం దిశానిర్దేశంచేస్తేముందు ముందు ఇటువంటి ర్యాగింగ్‌లను పూర్తిగా అరికట్టవచ్చును.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### మాతృభాషలోనే విద్యాబోధన జరగాలి

ప్రస్తుత విద్యా విధానంలో విద్యార్థులు మానసిక వత్తిడికి లోనవుతున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 350(ఎ) ప్రకారం మాతృభాషలోనే విద్యాబోధన చేయాలి. ఓపెన్ బుక్ పరీక్షలు నిర్వహించాలి. పుస్తకాల బరువుతగ్గించాలి. ఫీజులను నియంత్రించాలి. శారీరక శిక్షలు నిషేధించాలి. విద్యార్థులకు ఆసక్తి ఉన్న అంశంలోనే విద్యాబోధన చేయాలి. ఆట పాటలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

- పుట్లూరి రాం నర్సింహారెడ్డి, నల్లగొండ జిల్లా

### సౌర పార్కులు ఏర్పాటు చేయాలి

పెరుగుతున్న ఉప ధృవాలు, సుడిగుండాలు వాతావరణ మార్పులు జనజీవనంపైన చాలా ప్రభావాన్ని చూపుతున్నాయి. మరొకవైపు ప్రపంచఉష్ణోగ్రతలుతగ్గించడం కోసం ఒప్పందాలు జరుగుతున్నాయి. సౌర పవన విద్యుత్ ఉత్పత్తి ద్వారా జార్ఖండ్ తెలంగాణ, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్‌లాంటి బొగ్గు ఉత్పత్తి చేసే రాష్ట్రాలు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆ రాష్ట్రాలలో పీపీపీ మోడ్‌లో సౌర పార్కులు, సౌర విద్యుత్ ఉత్పత్తి క్లస్టర్లు ఫామ్ చేయాలి.

- భారత అవినాష్, జనగామ

### సమావేశాల నిర్వహణలో లోపాలు సరిచేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి నెలమూడవ శనివారం జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహణలో అనేక లోపాలు బయటపడ్డాయి. ఉపాధ్యాయులు ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా ఉదయం ఉపాధ్యాయులందరూ తమ తమ పాఠశాలలకు వెళ్లి మధ్యాహ్నం వరకు తమ పాఠశాలలో విధులు నిర్వహించి, తర్వాత వారికి కేటాయించిన క్లస్టర్ పాఠశాలలకు ఒంటి గంటకు హాజరుకావడం చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. క్లస్టర్‌పాఠశాల సమావేశాల పనివేళలు అర్ధ రోజు కాకుండా ఒకరోజు పూర్తిగా వుండాలి. అలా వీలుకానీ పక్షంలో పాత పద్ధతినే కొనసాగించాలి. ఇటీవలజరిగిన సమావేశాలు సాయంత్రం ఐదు గంటలవరకు జరిగాయి. సాయంత్రం ఐదుగంటల తర్వాత దాదాపు 5:45వరకు ఉపాధ్యాయులు వేచి ఉండి అటెండెన్స్ యాప్‌లో తమ హాజరును నమోదు చేసుకోవడం కొరకు ఎంత ప్రయత్నించినప్పటికీ ఫేషియల్ అటెండెన్స్ యాప్ పని చేయకపోవడంతో ఉపాధ్యాయులు ఆందోళనకు గురయ్యారు.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### రాష్ట్రపతి పాలన విధించాలి

భారతీయ జనతా పార్టీ దేశంలో పగ్గాలు చేపట్టిన తరువాత ఏరాష్ట్రంలోనూ రాష్ట్రపతి పాలన విధించిన దాఖలాలులేవు. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించడం కేవలం బి.జె.పి. స్వయంకృతాపరాధమే. ఇది కాదన లేదనే పరమసత్యం. గత రెండు సంవత్సరాలుగా ఆ రాష్ట్రంలో మైతీ, కుకీ తెగల మధ్య రిజర్వేషన్ల వివాదం సృష్టించిన మారణ హోమాలు ఎడతెరపి లేకుండా జరుగుతున్నా ప్రధానమంత్రి వీటిని చల్లార్చే ప్రయత్నం చేయకపోగా ఒక్కసారి కూడా తన ఏలుబడిలో నున్న రాష్ట్రానికి వెళ్ళకపోవడం అగ్నిలో ఆజ్యం పోసినట్టయింది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### వయోపరిమితి పెంచాలి

ఏడు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక్క డిఎస్సి నోటిఫికేషన్ కూడా విడుదల చేయకపోవడంతో ఎంతో మంది అభ్యర్థులు నిర్ణీత వయసుమీరి డిఎస్సి రాసేందుకు దూరమవుతున్నారు. కొత్తప్రభుత్వం ప్రకటించనున్న డిఎస్సిలో అభ్యర్థులందరికీ న్యాయంజరిగేలా జనరల్ అభ్యర్థులకుగరిష్ట వయోపరిమితిని యాభై యేళ్లకు, మిగతా వెనుకబడిన కులాల వారికి యాభై ఐదేళ్ల వరకు పొడిగించాలి. వయోపరిమితి సడలింపు విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

మన వివి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)


# ర్యాగింగ్ నియంత్రణకు చర్యలేవి?

**విద్యాలయాల్లో యాంటీ ర్యాగింగ్ టీమ్‌లను ఏర్పాటు చేయాలి. సీనియర్లు, జూనియర్లకు వేరువేరుగా హాస్టల్ సౌకర్యం కల్పించాలి. సున్నితమైన ప్రదేశాలలో సి.సి కెమెరాలు ఏర్పాటు చేయాలి. కళాశాలలో చేరినప్పుడే విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి ర్యాగింగ్‌కు సంబంధించిన అఫడవిట్ తీసుకోవాలి. ర్యాగింగ్‌ను సమర్థవంతంగా అరికట్టే ప్రత్యక్ష చర్యను కళాశాలల్లో తీసుకోవాలి. హాస్టల్‌లో విద్యార్థుల కార్యకలాపాలపై వార్డెన్‌లు నిఘా ఉంచాలి. యాదృచ్ఛికంగా తనిఖీలు నిర్వహించాలి. విద్యార్థులు కూడా యాంటీర్యాగింగ్ సెల్స్, హెల్ప్‌లైన్ నంబర్లు, కౌన్సెలింగ్ సెంటర్లు మొదలైన వాటి గురించి తెలుసుకోవాలి. ర్యాగింగ్ నియంత్రణకు విద్యార్థులు, విద్యాసంస్థల అధికారులు, తల్లిదండ్రులు, మనస్తత్వవేత్తలు, పౌర సమాజం, న్యాయనిపుణులు, స్థానిక అధికారులు, రాజకీయ ప్రతినిధులు, సామాజిక సంస్థలు, మీడియా సమిష్టికృషితో ర్యాగింగ్‌ను నిరోధించవచ్చు.**

డి జె మోహనరావు

కేరళలోని కొట్టాయంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులపై సీనియర్లు ర్యాగింగ్ చేసారు. హాస్టల్ గదుల్లో వివస్త్రలను చేసి, ప్రైవేట్ భాగాలపై గాయాలు కలిగించడానికి డంబెల్స్ ఉపయోగించి తీవ్రమైన శారీరక వేధింపులకు గురిచేసి క్రూరంగా హింసించారు. ఈ విషయం విన్న ప్రజలందరూ ఒక్కసారి తుళ్లిపడ్డారు. కొత్తగా కాలేజీలో చేరిన విద్యార్థులతో స్నేహాన్ని బలపరుచుకునే విధానాన్ని మరచి సాటి విద్యార్థులను హింసకు గురిచేసి వాటిని చూసి పాశవిక ఆనందాన్ని పొందుతూ ఒక్కోసారి సాటి విద్యార్థులను చావు దాకా తీసుకెళుతున్నారు అక్కడి సీనియర్లు. ర్యాగింగ్ వందలాదిమంది అమాయకుల ప్రాణాలను బలితీసుకుంది. వేలాది మంది తెలివైన విద్యార్థుల కెరీర్‌ను నాశనం చేసింది. విద్యా సంస్థల్లో సీనియర్ విద్యార్థులు జూనియర్లను మానసికంగా, శారీరకంగా వేధించడం లేదా అణచివేయడాన్ని ర్యాగింగ్ అంటారు. మాట్లాడడం లేదా వ్రాయడం ద్వారా ఇతర విద్యార్థులను ఆటపట్టించేలా ప్రవర్తించడం లేదా అసభ్యంగా ప్రవర్తించడం. క్రమశిక్షణారాహిత్యంతో కూడిన ఏదైనా క్రమరహిత ప్రవర్తన అని 1999లో విశ్వజాగృతి కేసువిషయంలోసుప్రీంకోర్టు ర్యాగింగ్‌ను నిర్వచించింది. ఇది మానవ హక్కుల దుర్వినియోగానికి పరాకాష్ట. ర్యాగింగ్ అనేది శారీరక, మానసిక, లైంగిక వేధింపులతో సహా అనేక రూపాలలో ఉంటుంది. ర్యాగింగ్ కూడా ఒక రకమైన వివక్షే ! రంగు, జాతి, మతం, కులం, లింగం, లైంగిక ధోరణి, భాషా గుర్తింపు, పుట్టిన ప్రదేశం, నివాసస్థలం, ఆర్థిక నేపథ్యం, ప్రాంతీయత ఆధారంగా మరొక విద్యార్థిపై చూపే వివక్ష ! దీనికి ఎక్కువ శాతంలో సామాన్యులు మాత్రమే అధికంగా బలవుతున్నారు. సామాజికంగా, ఆర్థికంగా హోదాలో ఉన్నవారి జోలికి ర్యాగింగ్ దరిచేరదు. ఎందుకంటే వాళ్లంటే భయం. డెబ్బైవ దశకం చివరిలో ఒక ప్రాంతీయ ఇంజినీరింగ్ కళాశాలలో ఇద్దరు ఫ్రెషర్లు మరణించిన తరువాత కేంద్ర ప్రభుత్వం దేశంలో ర్యాగింగ్‌ను నిషేధిస్తూ మొదటిసారి నోటిఫికేషన్‌ను జారీ చేసింది. మద్రాస్ విశ్వవిద్యాలయం అప్పటి వైస్ ఛాన్సలర్ కుమారుడు నవరసుపై అదే కళాశాలలో సీనియర్ విద్యార్థి జాన్ డేవిడ్ దాడి చేయడమే కాకుండా తన పాదరక్షలను విప్పి నాకమని బలవంతం చేశారు. అతను అలా చేయడానికి నిరాకరించడంతో అతన్ని హింసాత్మకంగా కొట్టి చంపారు. ఈ కేసు ఆధారంగా 1997లో తమిళనాడు రాష్ట్రం దేశంలోనే మొట్టమొదటి ర్యాగింగ్ నిరోధక చట్టాన్ని ఆమోదించింది. ర్యాగింగ్‌ను అరికట్టేందుకు విశ్వవిద్యాలయాలకు మార్గదర్శకాలను జారీ చేయాలని విశ్వజాగృతి మిషన్ దాఖలు చేసిన పిల్‌పై సుప్రీంకోర్టు 1999లో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ని కోరింది. ప్రొఫెసర్ కెపియస్ ఉన్ని ఆధ్వర్యంలో నలుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ర్యాగింగ్‌పై చట్టాలు తీసుకురావాలని, అడ్మిషన్ రద్దు నుంచి లక్షరూపాయల వరకు జరిమానాతోపాటు శిక్షలువిధించాలని పేర్కొన్నారు. వసతి గృహాల్లో వార్డెన్‌లు అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. ర్యాగింగ్‌ను అరికట్టడంలో విఫలమైన సంస్థలను మూసేయ్యాలని కూడా సూచించారు. 2001లో సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా ర్యాగింగ్‌ను నిషేధించింది. ర్యాగింగ్ సమస్యలను పర్యవేక్షించడానికి, పరిష్కరించడానికి విద్యాసంస్థలలో ప్రొక్టోరల్ కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. తీవ్రమైన సంఘటనలు జరిగితే పోలీసులకు నివేదించాలని సిఫార్సుచేసింది.



2006లో సుప్రీంకోర్టు ర్యాగింగ్‌ను నిరోధించడానికి మార్గాలు, పద్ధతులను సూచించడానికి సిబిఐ డైరెక్టర్‌డాక్టర్ రాఘవన్ ఆధ్వర్యంలో మరొక కమిటీని ఏర్పాటుచేసింది. 2007 ఆర్.కె. రాఘవన్ కమిటీ నివేదిక ర్యాగింగ్‌ను మానసిక వ్యాధిగా అభివర్ణించింది. దాని నిషేధం, నివారణ చర్యల అమలు రెండింటినీ సిఫార్సుచేసింది. ర్యాగింగ్‌కు పాల్పడే వ్యక్తులపై తీసుకోగల చర్యలను, దీనిని అరికట్టడంలో విఫలమైన సంస్థలపై సాధ్యమయ్యే చర్యలను సూచించడం మొదలైన పలు కీలకఅంశాలను స్పృశిస్తూ ర్యాగింగ్‌కుమానసిక, సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక సహా అనేక అంశాలున్నాయని, ఇది ఉన్నత విద్యాప్రమాణాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొంది. పాఠశాల దశ నుంచే మానవీయ విలువలను పెంపొందించడంలో మన వైఫల్యం ర్యాగింగ్‌గా పరిగణించబడుతుందని పేర్కొంది. క్యాంపస్‌లలో ర్యాగింగ్ కేసుల పెరుగుదల సమస్యను పరిష్కరించడానికి యుజిసి ఉన్నత విద్యాసంస్థల్లో ర్యాగింగ్ ముప్పును అరికట్టడానికి కొన్ని నిబంధనలను 2009లో తీసుకువచ్చింది. ఈ నిబంధనలను అన్ని ఉన్నత విద్యాసంస్థలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించింది. ర్యాగింగ్ చేసిన వారు దోషులుగా తేలితే వారిపై తీసుకోవలసిన చర్యలను సూచించింది. అవి తరగతులకు హాజరు కాకుండాసస్పెన్షన్లు చేయొచ్చని, స్కాలర్‌షిప్ లేదా ఫెలోషిప్, ఇతర ప్రయోజనాలను ఉపసంహరించుకోవచ్చని, పరీక్షలకుహాజరు కాకుండా డిబార్ చేయొచ్చని, పరీక్షల ఫలితాలను నిలిపేయొచ్చని, సంస్థ నుండి బహిష్కరణ తత్ఫలితంగా నిర్ణీత వ్యవధిలో ఏదైనా ఇతర సంస్థలో ప్రవేశం నుండి డిబార్ చేయడం వంటివి ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1997లో ఆంధ్రప్రదేశ్ ర్యాగింగ్ నిషేధ చట్టాన్ని ప్రవేశపెట్టింది. విద్యాసంస్థలు, కళాశాలలు, విద్యను బోధించే ఏ సంస్థఅయినా, విద్యార్థి వసతిగృహం, ట్యుటోరియల్ కాలేజీ, రోడ్లు, బస్సులు ఆగేప్రాంతం, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, వైద్యశాలవంటి ప్రదేశాలన్నింటిలోనూ ర్యాగింగ్ జరపటం నేరంగా పేర్కొంది. ర్యాగింగ్ సందర్భంలో మరణించటం జరిగిన లేదా ఆ విద్యార్థి ఆత్మహత్యకు లోనైనా నేరస్తునికి జీవిత ఖైదు లేదా 10 సంవత్సరాల వరకు జైలుశిక్ష, 50,000 రూపాయలవరకు జరిమానా విధింపబడతాయని తెలిపింది. చట్టాలు ప్రధానంగా ర్యాగింగ్ మూల కారణాలు, ప్రవర్తనలను పరిష్కరించడం కంటే దానిని నిషేధించడంపై దృష్టి పెడుతున్నాయి. ఫలితంగా ర్యాగింగ్ సంఘటనలను నిరోధించడంలో విఫలమవుతున్నాయి. విద్యాసంస్థలు తమ ర్యాగింగ్ నిరోధక ప్రయత్నాలను ర్యాగింగ్ నిరోధక నోటీసులను ప్రదర్శించడం, అండర్‌టేకింగ్‌లను పొందడం వంటి లాంఛనాలకే పరిమితం చేస్తున్నాయి. ఇవి ర్యాగింగ్‌ను సమర్థవంతంగా నిరోధించలేకపోతున్నాయి. యుజిసి 2009 నిబంధనలు, మార్గదర్శకాలు ఉన్నప్పటికీ అధికారులు కఠినంగా అమలు చేయకపోవడం వల్ల క్యాంపస్ వాతావరణాలు అసురక్షితంగా మారుతున్నాయి. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ర్యాగింగ్ గురించి అవగాహన కలిగించాలి. విద్యాలయాల్లో యాంటీ ర్యాగింగ్ టీమ్‌లను ఏర్పాటుచేయాలి. సీనియర్లు, జూనియర్లకు వేరువేరుగా హాస్టల్ సౌకర్యం కల్పించాలి. సున్నితమైన ప్రదేశాలలో సి.సి కెమెరాలు ఏర్పాటుచేయాలి. కళాశాలలో చేరినప్పుడే విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి ర్యాగింగ్‌కు సంబంధించిన అఫడవిట్ తీసుకోవాలి. ర్యాగింగ్‌ను సమర్థవంతంగా అరికట్టే ప్రత్యక్ష చర్యను కళాశాలల్లో తీసుకోవాలి. హాస్టల్‌లో విద్యార్థుల కార్యకలాపాలపై వార్డెన్‌లు నిఘా ఉంచాలి. యాదృచ్ఛికంగా తనిఖీలు నిర్వహించాలి. విద్యార్థులు కూడా యాంటీర్యాగింగ్ సెల్స్, హెల్ప్‌లైన్ నంబర్లు, కౌన్సెలింగ్ సెంటర్లు మొదలైన వాటి గురించి తెలుసుకోవాలి. ర్యాగింగ్ నియంత్రణకు విద్యార్థులు, విద్యాసంస్థల అధికారులు, తల్లిదండ్రులు, మనస్తత్వవేత్తలు, పౌరసమాజం, న్యాయనిపుణులు, స్థానిక అధికారులు, రాజకీయ ప్రతినిధులు, సామాజిక సంస్థలు, మీడియా సమిష్టికృషితో ర్యాగింగ్‌ను నిరోధించవచ్చు. దీన్ని అరికట్టడానికి చట్టాలు, విద్యాసంస్థల భాగస్వామ్యం, సమాజంలో నైతిక బాధ్యత అవసరం. ప్రతివిద్యార్థి సురక్షితమైన వాతావరణంలో చదువుకునే హక్కును కాపాడటం అందరి కర్తవ్యం. ర్యాగింగ్ రక్కసిని పక్కకు తోసేయాలి. ●

# ప్రజాస్వామ్యానికి సరైన చిరునామా భారత్


కనుమ ఎల్లారెడ్డి

ప్రపంచంలోని అన్ని దేశాలలో కంటే భారత్‌లోనే ప్రజాస్వామ్యం బలంగా ఉంది. భారత్‌లో ప్రజాస్వామ్యం చూసి ఎన్నో దేశాలు నేర్వవలసి ఉంది. నియంతలుఎక్కువ కాలం నిలదొక్కుకోలేరు. అందుకు ఫాసిజం, నాజిజమే ఉదాహరణ. అసలు నియంతలు భారత్‌లో ఉండరు. ఉన్నా ఎక్కువ కాలం మనజాలలేరు. నేడు విశ్వమంతా భారత్ వైపే దృష్టి సారిస్తోంది. భారత్ వంటి అతి పెద్ద దేశాలలో ప్రజాస్వామ్యం బతికి బట్టకట్టాలంటే మాటలు కాదు. అందుకు నేతలు కూడా శ్రమించాలి. మరీ ముఖ్యంగా ప్రజలు నీతి వర్తనులుగా ఉండాలి. అబ్రహం లింకన్ ప్రజాస్వామ్యంపై చెప్పిన నిర్వచనం నూటికి నూరు పాళ్లు భారత్‌కు అతికినట్లు సరిపోతుంది. ఆయన మాటలలో "ప్రజలకొసం, ప్రజల వలన, ప్రజల చేత ఎన్నుకోబడినదే అసలు సిసలు ప్రజాస్వామ్యం. ఇక్కడ ప్రజలకే అధికారం ఇవ్వబడింది. తనకున్న ఓటు హక్కు ద్వారా ప్రజానీకం ప్రభుత్వాలను మార్చి వేయగలరు. భారత్‌లో ఓటు హక్కు నిర్ణీత వయోపరిమితి అంటే 18 సంవత్సరాలు దాటిన ప్రతి పౌరునకు ఎటువంటి వివక్ష లేకుండా ఇవ్వబడింది. ఇక్కడ చదువు కొలమానం కానేకాదు. ఓటర్‌కు వయసే ముఖ్యం. అంటే నిర్ణీత వయసు వచ్చిన తరువాత అతనికి లేక ఆమెకు ఆలోచించే గుణం ఉంటుంది అనేది ఇక్కడముఖ్యం. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు ప్రజలు నిశితంగా గమనిస్తారు. అభివృద్ధి, సంక్షేమం గమనిస్తారు. రెండు సమపాళ్లలో ఉంటే అటు వంటి ప్రభుత్వంను ఎన్నుకుంటారు. ఇటీవల ఎన్నికలలో కూడా అదే రుజువైంది. అందుకనే భారత విదేశాంగ మంత్రి జై శంకర్ కూడా భారత్‌లో ప్రజాస్వామ్యం ఎప్పుడు విజయ వంతం అవుతుంది. ప్రజాస్వామ్యానికి అసలు చిరునామా భారతే అని చెప్పడం గమనార్హం. మన పొరుగు దేశాలలో ప్రజాస్వామ్యం విఫలంకావటం, ఆర్థిక సంక్షోభం, అస్థిరత చోటు చేసుకోవడం, సాక్షాత్తు ఒక ప్రధానిపై తిరుగుబాటు చేయడం, ప్రధాని నివాసంలోకి చొరబడటం, చివరికి ప్రధాని పలయానం చేయడం చూస్తున్నదే. అటు వంటి అమానుష చర్యలు భారత్‌లో మచ్చుకైనా కనిపించవు. కారణం ప్రభుత్వం నిబద్ధతతో, కార్యశీలతతో ప్రజారంజకంగా పనిచేయటమే. ఒక ప్రధానిని పదవీ విచ్యుతుని చేయడంఅంటే దానికి కొన్ని పద్ధతులున్నాయి. అంతేకాని ప్రధాని నివాసంలోకి జోరబడటం, చివరకు ప్రధాని పారిపోవటం, దాడి చేయటం హేయమైన చర్య. ప్రజాస్వామ్యం బలంగా లేకపోతే, పాలన సరిగ్గాలేకపోతే ఇటువంటి చర్యలు ఉంటాయి. భారత్‌లో ప్రజాస్వామ్యం ఎప్పుడు బలంగానే వుంటుంది. ప్రజలకు అవసరమైన చర్యలు చేపడుతుంది. దానికి ఉదాహరనే 80కోట్ల మందికి రేషన్ ఉచితంగా ఇవ్వటం. ప్రజలు ఓటింగ్‌లో పాలుపొందడం. మ్యూనిచ్‌లో ఇదే విషయాన్ని మన విదేశాంగా మంత్రి చెప్పడం సరైనదే. దాదాపు 70కోట్ల మంది ఓటింగ్‌లో స్వేచ్ఛగా పాల్గొన్నారు. ప్రజాస్వామ్యం ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని నిలబడింది. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితులలో ప్రజలు చూపిన క్రమశిక్షణ ఎన్నదగినది. అంటే ప్రభుత్వానికి, ప్రజలు పూర్తిగా సహకరిస్తున్నట్లే లెక్క. ప్రజలకు లోబడి ప్రభుత్వం, ప్రభుత్వానికి లోబడి ప్రజలు ఉండటం భారత్ చేసుకున్న అదృష్టం. నాటికీ, నేటికీ విశ్వంలో భారతే అసలు, సిసలు ప్రజాస్వామ్యం. అది దేశ ప్రజలందరికి గర్వకారణం. ●

# గిరిజన హక్కులను కాలరాస్తున్న చట్టాలు!

బొల్లిముంతసాంబశివరావు

అడవి, అటవీభూముల, సంపదలపై తరతరాలుగా వస్తున్న ఆదివాసీ గిరిజనుల హక్కులను హరించటానికి వలస పాలకుల నుంచి దేశీయ పాలకుల వరకు అనేక గిరిజన వ్యతిరేక చట్టాలు చేశారు. 1855లో భారత గవర్నర్ జనరల్‌లాగా బ్రిటిష్ ప్రభుత్వం పంపిన డల్హౌసీతొలి గిరిజన వ్యతిరేక అటవీ విధానాన్ని ప్రకటించి, అటవీ సంపదలన్నీ ప్రభుత్వ ఆస్తిగా ప్రకటించాడు. 1864లో అటవీ ఇన్‌స్పెక్టర్ జనరల్ నియామకంతో అడవిపై బ్రిటిష్ ప్రభుత్వ పెత్తనం ప్రారంభమైంది. 1865లో మరోచట్టం ద్వారా పూర్తిగా అడవులను తనఆధీనంలోకి తెచ్చుకునేందుకు బ్రిటిష్ ప్రభుత్వం హక్కు పొందింది. అధికార మార్పిడి తర్వాత దేశీయ పాలకులు, వలస పాలకుల విధానాలనే కొనసాగించారు. ఈ విధానం ద్వారా కేంద్రప్రభుత్వం రిజర్వు, రక్షిత, గ్రామ అడ వులుగా, అటవీ ప్రాంతాన్ని విభజించింది. ఫలితంగా అడవి పై గిరిజనుల హక్కు పరిమితమైంది. 1973లో 'టైగర్ ప్రాజెక్టు' పేరుతోగిరిజనులను అడవి నుండి వెల్లగొట్టేందుకు పూనుకుంది. 1980లో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన గిరిజన వ్యతిరేక చట్టం అడవి నుండి గిరిజనులను ఖాళీ చేయించే చర్యలు తీసుకుంది. 2023లో మోడీ ప్రభుత్వం అటవీ హక్కుల సవరణ చట్టద్వారా అటవీ భూములను బడా పారి శ్రామికవేత్తలకు కట్టబెట్టే విధానాలు చేపట్టింది. అడవిపై తమకు తరతరాలుగా ఉన్నహక్కును హరిస్తుండడం వలన పాలకులు, దేశీయ పాలకులు చేసిన చట్టాలకు వ్యతిరేకంగా గిరిజనులు అనేక పోరాటాలుచేశారు. 1802-03లో తిరుగుబాటు, 1830లో బీహార్, బెంగాల్లలో కోలి తిరుగుబాటు, 1855-56లో సంతాల గిరిజనుల తిరుగుబాటు, 1967లో నక్సల్బరీ గిరిజన రైతాంగ తిరుగుబాటు, 1968-70 వరకుసాగిన శ్రీకాకుళ గిరిజన మిలిటెంట్ ఉద్యమం ముఖ్య మైన గిరిజన పోరాటాలు. షెడ్యూల్డ్ ఏరియా భూ బదలా యింపు నిబంధనల 1959 చట్టం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మార్చి 4,1959లో అమల్లోకి వచ్చింది. ఈచట్టం వచ్చి66 సంవత్సరాలైనా, అమలు మాత్రం జరగలేదు. ఈచట్టంలోనూ గిరిజనులకు నష్టం కలిగించే అంశాలు ఉన్నాయి. ఈ చట్టం గిరిజనుల భూములను, 1963కంటేముందు నుంచి స్థానికంగా ఉండి భూమి హక్కులు కలిగిన గిరిజనేతురుల భూములను కూడా కాపాడుతుంది. దీనిఫలితంగా గిరిజనులకు చెందాల్సిన భూములు గిరిజనేతురుల పరమోతాయి. ఇది గిరిజన హక్కులను కాలరాయటమే. భారత రా జ్యాంగంలో ఆర్టికల్ 244 (1)ప్రకారం 5వ షెడ్యూల్డ్ ప్రాంతాలుగా గుర్తించిన వాటిల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలతోపాటుతెలంగాణ ప్రాంతంలో ఉమ్మడి అదిలాబాద్, వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాలుకూడా ఉన్నాయి. వీటిల్లో ఐదవ షెడ్యూల్డ్ అమల్లో కూడా ఉంది. తెలంగాణ ప్రాంతంలో ఈచట్టం 1963లో అమల్లోకివచ్చింది. ఈచట్టం నియమాలను 1969లో రూపొందించారు. దీనికి కీలకసవరణలు 1970 జరిగాయి కనుక ఈచట్టం 1/70గా ప్రాచుర్యంలో ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం గిరిజన ఉద్యమం, ఆంధ్రప్రదేశ్‌లో గిరిజనుల భూమి సమ స్యను ముందుకు తెచ్చింది. గిరిజన



పోరాటాలు ఇతర ప్రాంతాలకు విస్తరించకుండా చూసేందుకు ప్రభుత్వమే గిరిజను లకు భూములు ఇచ్చివారి హక్కులకు రక్షణ కల్పిస్తుందనే భ్రమలు కల్పించటానికి ఆనాటి బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ 1970లో1/70 చట్టాన్ని చేసింది. ఈచట్ట ప్రకారం గిరిజన ప్రాంతాల్లో భూమిపై పూర్తిహక్కు గ్రామసభలకు, పంచాయితీలకు, గిరిజన సలహామండలికి ఉంటుంది. గిరిజన ప్రాంతాల్లో సెంటు భూమి సేకరించాలన్నా గ్రామసభ, పంచాయితీ తీర్మానం అవసరం. ఈతీర్మానం గిరిజన సలహా మండలిపంపుతారు. 1/70సెక్షన్ 3 ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతాల్లోని అన్ని అటవీ సంపదలు, భూములు కేవలం గిరిజనులకు గాని లేక గిరిజనులు మెంబర్లుగా ఉన్న సొసైటీకి మాత్రమే చెందుతాయి. అందుకు విరుద్ధంగా గిరిజనే తరులు భూములు పొందితే చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయి. ఒక గిరిజనేతరుడి నుంచి గిరిజనుడు లేదా గిరిజనులతో కూడిన సొసైటీ బదలాయింపు చేసుకోవచ్చు. ఏజన్సీ ప్రాంతంలో ఒక గిరిజనేతరుడికి భూమిపై హక్కుఉంటే, తమ వారసులకు మాత్రమే భూబదలాయింపు చేయాలి. 5వషెడ్యూల్లో ఉన్న అటవీ భూములను ప్రైవేట్ మైనింగ్ కంపెనీలకు లీజుకి ఇచ్చిన చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమతాస్వచ్ఛంద సంస్థ 1993లో హైకోర్టులో కేసు వేయగాదాన్ని హైకోర్టుకొట్టివేస్తే, తిరిగి సమతాసంస్థ సుప్రీమ్ కోర్టులో స్పెషల్లీ వ్‌పిటిషన్ దాఖలు చేసింది. 1997 జూలైలో సుప్రీమ్కోర్టు త్రిసభ్య ధర్మాసనం తనతీర్పులో షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ప్రైవేట్మైనింగ్ కంపెనీలకు ప్రభుత్వలేదా దానిసంస్థలు లీజుకిఇచ్చిన భూములు చెల్లవని తీర్పుఇచ్చింది. ఇదిసుప్రీమ్ కోర్టు సమతా తీర్పుగా ప్రాచుర్యంపొందింది. పీసాచట్టంకూడాప్రతిఆదివాసీ సమూ హా నికి, తమ గ్రామపరిధిలోని సహజవనరులపై హక్కు గ్రామ సభలకు మాత్రమే ఉందని స్పష్టంచేసింది. చట్టాలు చేయటం, వాటిని నిర్వీర్యం చేయటం పాలకుల విధానంగా మారింది. ఏచట్టం సక్రమంగా అమలుజరపలేదు. 1/70 చట్టం అందుకు మినహాయింపుకాదు. చట్టంలోకూడా గిరిజనేతర భూకామందులకు అనుకూలంగా అనేక అంశాలున్నాయి. గిరిజనులకు చెందాల్సిన వేలాది ఎకరాల భూములు గిరిజనేతరుల ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు డివిజన్లో 29,554.16 హెక్టార్లు, ఖమ్మం ఏజన్సీలో 4,07, 368 ఎకరాలు, వరంగల్ జిల్లా ములుగు మండలంలో 1200 ఎకరాల భూములను గిరిజనేతరులు కబ్జాచేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమగోదావరి జిల్లామనుగోపాల ప్రాంతంలో వేలాది ఎకరాల గిరిజన భూములను భూస్వాములు దౌర్జన్యంగా కాజేశారు. గిరిజనులకు చెందాల్సిన అటవీ భూములను, బహుళజాతి సంస్థలకు, గిరిజనేతరులకు కట్టపెట్టేందుకు 1996-2001 మధ్యతెలుగుదేశం ప్రభుత్వ పాలనలో1/70 చట్టసవరణకు నాటి ముఖ్యమంత్రి దగ్గర నుండి శాసనసభ కమిటీల నివేదికలదాకా అనేక ప్రయత్నాలు జరిగాయి. గత చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగానే 1/70 చట్టం గురించి స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడటం జరి గింది. చట్టంరద్దు అయితే భూములను, అటవీ సంపదలను గిరిజనులు కోల్పోతారు. ఈప్రమాదాన్ని గ్రహించిన స్పీకర్కి, కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గిరిజన ప్రజలు ఉద్య మించారు. ప్రభుత్వం వెడల గిరిజనుల్లో ఏర్పడిన వ్యతిరేక తను గమనించి, ఆఉద్యమాన్ని విరమించేలా చేయటాని కి1/70 చట్టాన్నిరద్దుచేయమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ప్రకటనచేయాల్సి వచ్చింది. గిరిజనులు అప్రమత్తత కలిగి ఉండాలి. ●

05ATP17_05ATP17.qxd 17-02-2025 PM 10:33 Page 1



## ఉపాధి పనుల వద్ద మౌళిక వసతులు కల్పించాలి



ఎంపిడిఒకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**పుట్లూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు జరుగు ప్రదేశాల్లో మౌళిక వసతులు కల్పించాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.సూరి ఆధ్వర్యంలో బుధవారం ఎంపిడిఒ అలివేలమ్మకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పనులు వంద రోజులు పూర్తి చేసుకున్న కుటుంబాలకు అదనంగా 50 రోజులు కల్పించాలన్నారు. కూలీలకు గ్రామాల్లో సమర్థంగా పనులు కల్పించాలన్నారు. ప్రస్తుతం ఎండలు వుండడం వల్ల ఉపాధి పనుల వద్ద మంచీనీరు, మజ్జిగ, మెడికల్ కిట్లను అందుబాటులో వుంచాలన్నారు. ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలన్నారు. అలాగే దివ్యాంగులకు గ్రామ అందుబాటులోనే పనులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి టి.పెద్దయ్య, మండల అధ్యక్షులు రాజు కుళ్లాయప్ప, నాయకులు జి.వెంకటచౌదరి, బి.భాస్కర్‌రెడ్డి, కె.నాగభూషణ్, రామానుజన్‌రెడ్డి, నాగలింగం, ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మంపల్లి పిహెచ్‌సిని తనిఖీ చేసిన డిపిఎంఒ



రికార్డులను పరిశీలిస్తున్న డిపిఎంఒ రవిశంకర్

**యల్లనూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా డిపిఎంఒ రవిశంకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పిహెచ్‌సిలోని పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని వైద్యపరీక్షలకు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఒ లక్ష్మినారాయణమ్మ, సూపర్‌వైజర్లు రాము, విజయలక్ష్మి, ఫార్మసిస్ట్ బాబురావు, ల్యాబ్ టెక్నీషియన్ హరి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో సైబర్ సురక్ష కార్యక్రమం




ఎల్ఇడి స్క్రీన్ ద్వారా అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**పెద్దవడుగూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

ప్రజలు సైబర్ నేరాల బారినపడకుండా వుండేందుకు జిల్లా ఎస్‌పి జగదీష్ ఆదేశాల మేరకు సోమవారం మండల ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో సైబర్ సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగానప్రజలకు ఎల్ఇడి స్క్రీన్ ద్వారా వీడియోల ద్వారా సైబర్ నేరాల బారినపడకుండా అవగహన కల్పించారు. సైబర్ నేరాలపై టోల్‌ఫ్రీ నెంబర్ 1930 గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ఇటీవల కాలంలో సైబర్ నేరాలు అధికమవుతున్నాయని చాలా మంది సైబర్ నేరాలకు గురవుతున్నారన్నారు. కావునా ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా వుండాలంటూ ఆయన ప్రజలకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి



తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డికి వినతిపత్రంనఅందచేస్తున్న దృశ్యం

**యాడికి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని నాగులకట్టవీధి శివాలయం సమీపంలోని కాలనీలో అపరిష్కృత డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డి, ఎంపిడిఒ వీర్రాజుకు వినతిపత్రం అందచేశారు. శివాలయం సమీపంలో డ్రైనేజీ కాలువ కొరకు పంచాయతీ సిబ్బంది గుంతలు తీసి అనంతరం వాటి పనులు అలాగే వదిలేశారని వాటి నుండి మురుగునీరు అంతా స్టోరేజ్ అవుతూ దుర్వాసన వెదజల్లుతోందని వాటి వల్ల శివాలయానికి వచ్చే భక్తులు పరిసర ప్రాంత ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని మురుగుకాలువ పనులు పూర్తి చేసి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు. ఈ కార్యక్రమంలో పీపుల్ హ్యూమన్స్ రైట్స్ కమిటీ జిల్లా సెక్రటరీ జి.నారాయణస్వామి, చంద్రమౌళి, నాగరాజు, రామాంజనేయులు, నాగేష్, దేవేంద్ర, వెంకటరాముడు, తదితరులు పాల్గొన్నారు.

## నాగాభరణ అలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**



తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గ రామలింగేశ్వరస్వామి సోమవారం నాగాభరణ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మాఘమాసం మూడవ సోమవారం పురస్కరించు కుని ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని బిల్వపత్రాలతో పాటు వివిధ రకాల పూలమాలలతో, పంచముఖం కవచంతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పరిశె చంద్రశేఖర్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ షాపు ప్రారంభోత్సవం చేసిన జెసి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**



జె.సి ప్రభాకర్‌రెడ్డికి వినాయకుని విగ్రహం అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రి పట్టణం యల్లనూరు రోడ్డులోని రషీద్ రూములకు ఎదురుగా హనుమాన్ ఎంటర్ ప్రైజస్ వారి నూతన ఎలక్ట్రికల్, ప్లంబింగ్ సామాగ్రి షాపును సోమవారం మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జె.సి మాట్లా డుతూ వినియోగదారులకు నాణ్యమైన వస్తువులను సరసమైన ధరలకు అందచేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామాంజనమ్మ, రామచంద్ర, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ



విద్యార్థులకు ఉచితంగా అద్దాలను పంపిణీ చేసిన దృశ్యం

**యాడికి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

మండలంలోని కోనఉప్పలపాడులో గ్రామంలోని జిల్లా పరిషత్ ఆవరణలో తాడిపత్రి డివిజన్ జిపిఎంఇఇ మధుసూన్‌రాజు జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో జిల్లా సివిల్ సర్జన్ సైదన్న ఆదేశాల మేరకు సోమవారం పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా 11 మంది విద్యార్థినీ, విద్యార్థులకు కంటి అద్దాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్దన్న, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద అన్నదానం

**పుట్లూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 70 సోమవారాలుగా దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆలయం అభివృద్ధి చేయడానికి గాను ప్రతి సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్.ఓబులేసు, నగరూరు దాసన్న, భారతీయ జనతాపార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందా శ్రీనివాసులరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## ఇంటి పట్టాలు మంజూరు చేయాలని వినతి




వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**అమడగూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

మండలంలోని గాజులపల్లి, కొలిమిరాళ్లపల్లి గ్రామాల్లోని ఇళ్లు లేని నిరుపేదలతో పాటు మండలంలోని పాత్రికేయులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహశీల్దార్ మహేష్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు మాట్లాడుతూ తాము గత కొన్ని సంవత్సరాల నుండి ఇళ్లు లేకన కుటుంబసభ్యులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. పలు దఫాలుగా వినతిపత్రాలను అందచేసినా పట్టించుకున్న పాపానపోలేదన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు గాని, అధికారులు గాని స్పందించి ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పుతోళ్ల కిష్టప్ప, తాడిపత్రి వెంకటనారాయణ, తాడిపత్రి సుధాకర్, దేరంగుల శ్రీనివాసులు, దేరంగుల రామాంజనేయులు, మల్లికార్జున, ఉయ్యాల చిన్న లక్ష్మినారాయణ, తాడిపత్రి రాజగోపాల్, శెట్టిపట్టి శ్రీనివాసులు, కుచపు నాగరత్నమ్మ, వల్లిపి రేవతి, వల్లిపి అనంతమ్మ, మంజుల రామాంజి, తాడిపత్రి రమణమ్మ, తాడిపత్రి అమరమ్మ, ఉప్పుతోళ్ల కిష్టప్ప అలియాస్ మూగి ఉప్పుతోల కృష్ణమ్మ, తాడిపత్రి రామ్మోహన్, పల్లె రామచంద్ర, మాజీ ఎంపిపి ఉప్పుతోళ్ల పెద్ద వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు రూ 26 వేలు వేతనం ఇవ్వాలి



ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్న అంగన్వాడిలు

**ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

అంగన్వాడీలకు 26 వేలు వేతనం ఇవ్వాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ జీవో ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు నాయకులు సూపర్వైజర్ విజయ కుమారికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇచ్చారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం మండలంలోని ఎంబి క్రాస్ లో ఉన్న ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జిఎల్ నరసింహులు, నాయకులు లక్ష్మీనారాయణ, వివి రమణ, రంగమ్మ, ఆశీర్వాదమ్మలు అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, గ్రాడ్యూటీ అమలు చేయాలన్నారు. హెల్పర్లకు ప్రమోషన్ అమలు చేయాలన్నారు. సర్వీసులో ఉన్న వారి దహన సంస్కార ఖర్చులకు రూ.20 వేలు, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు, టీఏ బిల్లులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాణిమాల, నాగమణి, వరలక్ష్మి, సునీత బాయ్, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు

## నేటి నుండి ఆధార్ క్యాంపులు

**పుట్లూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

పుట్లూరు మండలంలో మంగళవారం నుండి స్పెషల్ ఆధార్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ అలివేలమ్మ తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 18 నుండి 21వతేదీ మొదటి విడతగా కడవకల్లు, మడ్డిపల్లి, కుమ్మనమల, బాలాపురం పంచాయతీల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే 24 నుండి 28వతేదీ వరకు వెల్లుట్ల, పుట్లూరు. అరకటవేముల, మడుగుపల్లి, శనగల గూడూరు పంచాయతీల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. కావునా ప్రజలు ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ కోరారు.

## సెయింట్ థామస్ పాఠశాలపై చర్యలు తీసుకోండి

**- కలెక్టర్‌కు వైఎస్ఆర్‌సిపి విద్యార్థి విభాగం నేతలు వినతి**



కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

**కదిరి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

పట్టణంలోని కాలేజీ సర్కిల్‌లో ఉన్నటువంటి సెయింట్ థామస్ పాఠశాల ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పురాతన భవనంలో నిర్వహిస్తూ పిల్లల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, ఆ పాఠశాల యజమానులపై చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్‌సిపి విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులుచల్లా చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ చేతన్‌కు వినతిపత్రం అందజేశారు. సోమవారం స్థానిక ఆర్‌డిఓ కార్యాలయంలో జిల్లా స్థాయి ప్రజా గ్రీవెన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా సెయింట్‌థామస్ పాఠవాల గురించి కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. జాతీయ రహదారి 42కి కనీసం 10 అడుగులు దూరం కూడా లేదని, పాఠశాలకు ప్రహరీగోడ నిర్మించ లేదని, రద్దీగా ఉండే ప్రదేశంలో ఏదైనా హెవీ వెహికల్స్ వచ్చి జరగరాని ప్రమాదం జరిగితే పాఠశాల భవనంలోకి దూసుకెళ్లే అవకాశం ఉందన్నారు. పాఠశాల పురాతన భవనమని పాఠశాల నిర్వహణకు సాధ్యం కాదన్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకుండానే సెయింట్‌థామస్ పాఠశాల గుర్తింపును రద్దు చేసి నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. లేని పక్షంలో భవిష్యత్తు ఉద్యమాలకు పూనుకుంటామన్నారు.

## ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన సిఐటియు నాయకులు**



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

**కదిరి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాల్లో విధులు నిర్వహిస్తున్న ఔట్‌సోర్సింగ్‌కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ టిఎస్.ఛేతన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ.. ఔట్‌సోర్సింగ్ కార్మికుల న్యాయమైన కోరికలు, మినిమమ్ టైం స్కేల్ అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఆప్కాబ్ విధానాన్ని యతావిధిగా కొనసాగించాలని ఆ సంస్థ నుంచి గుర్తింపు కార్డుల మంజూరుతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి బత్తల సాంబశివ, నాయకులు చంద్రమౌళి, శివ ప్రసాద్, నిర్మల, ప్రశాంత్, రఘురామయ్యతోపాటు డివిజన్ పరిధిలోని ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

**పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి :**

పట్టణంలో 6వ వార్డు పాత, కొత్త అమీన్ నగర్‌లో నివాసం ఉంటున్న నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని ఆర్‌డిఓ కారార్యలయంలో జరిగిన గ్రీవెన్స్‌లో కలెక్టర్ చేతన్, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌కు సిఐటియు నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. అర్హులైన పేదలందరికీ నివాస స్థలాలతోపాటు పక్కా గృహాలను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

## కార్మికులకు మున్సిపల్ శాఖనే వేతనాలు చెల్లించాలి

**- ఇంజనీరింగ్ కార్మికులకు గత సమ్మె హామీ ప్రకారం వేతనాలు పెంచాలి**

**- ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్**




నగర మేయర్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**అనంతపురం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**

మున్సిపల్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈ రోజు అనంతపురము నగరపాలక సంస్థ కమీషనర్ బాలస్వామి,మేయర్ వసీం సలీం లకు వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ప్రతిసారి కొత్త విధానాలు తీసుకువచ్చి మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు,పర్మినెంట్ చేయాలన్న ప్రధానమైన సమస్యని పట్టించుకోవడం లేదన్నారు,అవుట్సోర్సింగ్ కార్మికులుగా విధుల్లో చేరి అవుట్సోర్సింగ్ కార్మికులుగానే రిటైర్మెంట్ అవుతున్నారన్నారు,గత సమ్మెలో ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలు పెంచుతామని ఇచ్చిన హామీని ఇంతవరకూ అమలుచేయలేదన్నారు,15 వేల వేతనంతో కుటుంబాల పోషణకు ఇబ్బందిగా మారిందన్నారు,స్కూల్ స్వీపర్లు వాచ్మెన్లకు గత 10 సం,ల నుండి వేతనాలు పెంచడం లేదన్నారు,4 వేలు వేతనం ఇస్తూ కార్మికులతో రోజంతా పని చేయించుకుంటూ నెలల తరబడి వేతనాలు బకాయి పెడుతున్నారన్నారు,వీరిని ఫుల్ టైమ్ వర్కర్లుగా గుర్తించి కనీస వేతనాలు ఇవ్వాలన్నారు,జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచి పనివత్తిడి తగ్గించాలన్నారు,ఇంజనీరింగ్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు,బకాయి ఉన్న 9 నెలల ఈపీఎఫ్ సొమ్మును కార్మికుల ఖాతాల్లో జమ చేయాలన్నారు,కార్మికులకు పనిముట్లు వెంటనే ఇవ్వాలన్నారు,ఇతర కార్మిక సమస్యలపై దశలవారీగా ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తిగిగేది నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,తిశి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి,జిల్లా కోశాధికారి వేణుగోపాల్,జిల్లా సమితి సభ్యులు నాగరాజు,నాగేంద్ర బాబు,తిరుమలయ్య,ప్రసాద్,ఎర్రప్ప,అసేన్,కుళ్ళాయప్ప,నాగరాజు పాల్గొన్నారు.

## వద్దిరాల పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు

**యాడికి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

మండలంలోని రామరాజుపల్లి గ్రామంలో వెలసిన వద్దిరాల పెద్దమ్మతల్లికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో అమ్మవారి విగ్రహప్రతిష్ఠ జరిగి 9 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మల్లికార్జున, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**యల్లనూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

యల్లనూరు 33/11 కెవి సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మంగళవారం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని ట్రాన్స్‌కో ఎఇ రవీంద్ర తెలిపారు. ఈ సందర్భంగా యల్లనూరు సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఇందుకు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## భూకబ్జాలపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్**




కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న టిడిపి పట్టణ అధ్యక్షులు

**కదిరి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

వైసిపి ప్రభుత్వ హయాంలో రెవెన్యూ అధికారుల సహకారంతో పెద్ద ఎత్తున భూ కబ్జాలకు పాల్పడ్డారని, వాటిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టి కబ్జా దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ జిల్లా కలెక్టర్ ఛేతన్‌ను కోరారు. సోమవారం ఆర్డిఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. కదిరి పొలంలోని సర్వే నెంబర్ 1781, 83-1, 469, 470, 472లలో జరిగిన భూ అక్రమాలపై నిగ్గు తేల్చాలన్నారు. కొంత మంది స్వార్థ పరులు పేదల ముసుగులో ప్రభుత్వ భూములు కబ్జా చేసి కోట్ల రూపాయలకు అమ్మేశారన్నారు. గత ప్రభుత్వంలో భూ కబ్జా దారులు ఇష్టాను సారంగా ప్రభుత్వ భూములు కబ్జా చేసి సొమ్ముచేసుకున్నారన్నారు. భూ అక్రమాలపై విచారణ కమిటీని నియమించి, కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు డైమండ్ ఇర్ఫాన్ కోరారు.

## ఆసుపత్రి విధి నిర్వహణ బాగుంది

**- జిల్లా వైద్యాధికారి ఫైరోజా బేగం**

**తలుపుల, ఫిభ్రవరి17,ప్రభాతవార్త:**



మందుల కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి

మండలకేంద్రంలోని ప్రాథ మిక ఆరోగ్యకేంద్రాన్ని సోమ వారం జిల్లా వైద్యాధికారి ఫైరోజా బేగం ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రి విధి నిర్వ హణ బాగుందని వైద్యులను అభినందించారు. ఆసుపత్రిలో ఉన్నటువంటి ప్రతి వార్డును పరిశీలించి ఎటువంటి సేవలు అందుబాటులో ఉన్నవి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పవర్‌గ్రిడ్ ఆధ్వ ర్యంలో ఆరోగ్యకేంద్రానికి కావాల్సి న పరికరాలు అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు.ఓపీ పెంచే విదంగాచూడాలన్నారు.ఆసుపత్రిలో ల్యాబ్‌టెక్నీషియన్,కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు జరిగేలా చూడాలని విలేకరులు అడగగా తొందర్లోనే ఏర్పాటు చేసే విదంగా చూస్తానని తెలిపారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు అందించ వలసిన వైద్యసేవల గురించి సిబ్బందికి తగు సూచనలు సలహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి,డిప్యూటి డి,యమ్,హెచ్,ఓ నాగేంద్రనాయక్,వైద్యులు అఫ్తాఫ్,అశ్రిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## భవిష్యత్తు మన ప్రభుత్వమే.. అధైర్య పడొద్దు అండగా ఉంటా

**- శ్రేణులకు ఉద్భోదించిన గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి**

**- వైవీఆర్‌ను సన్మానించిన నూతన సారథులు**



మాజీ ఎమ్మెల్యేతో సమావేశమైన పామిడి నాయకులు.



మాజీ ఎమ్మెల్యే వైవీఆర్‌ను సాన్మనిస్తున్న దృశ్యం.

**పామిడి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

భవిష్యత్తు మనదే రాబోయేది మన ప్రభుత్వమే.. అధైర్య పడొద్దు అండగా ఉంటా అని గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ ఇన్‌చార్జ్ వై.వెంకట్రామిరెడ్డి శ్రేణులకు భరోసా ఇచ్చారు. వెన్నునొప్పితో సతమతమవుతూ ఆపరేషన్ చేయించుకుని హైదరాబాద్‌లో విశ్రాంతి తరువాత గుంతకల్లు తన క్యాంప్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉన్నటువంటి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ ఇన్‌చార్జ్ వై.వెంకట్రామిరెడ్డిని ఆపార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి, మాజీ ఎంపీపీ పాళ్యం నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు చుక్కలూరు రామకృష్ణారెడ్డి, ఇటీవల పట్టణ రూరల్ కన్వీనర్లుగా ఎన్నికైన నాగూర్ ఈశ్వర్‌రెడ్డి, రమావత్ రామకృష్ణనాయక్‌లు కలిసి సన్మానించారు. ఈసందర్భంగా పెమ్మక చెన్నకేశవరెడ్డి, పాళ్యం నారాయణరెడ్డి, చుక్కలూరు రామకృష్ణారెడ్డి, నాగూర్ ఈశ్వర్‌రెడ్డి, రమావత్ రామకృష్ణనాయక్ మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్న వారికి తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు. పార్టీ మాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాబోవు ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతూ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని గుంతకల్లు ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డిని మరోసారి గెలిపించుకునేందుకు సైనికుల్లా కృషి చేస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ అధికారం కోసం అనేక వాగ్దానాలను గుప్పించిన ఎన్డీఏ పాలకులు ఆర్థిక లోటు అంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. రాబోయేది వైసీపీ ప్రభుత్వమే అని జగన్మోహన్‌రెడ్డి సుస్థిర పాలనను అందిస్తారని ఉద్ఘాటించారు. హైదరాబాద్‌లో వెన్నునొప్పికి చికిత్స తీసుకుని తిరిగి గుంతకల్లుకు వచ్చిన నాపై శ్రేణులు, ప్రజలు చూపించిన ప్రేమాభిమానాలు వెలకట్టలేనివని తెలియజేశారు. అనుపంల్లి సర్పంచు నారాయణస్వామి, విద్యార్థి విభాగం నియోజకర్గ అధ్యక్షులు నక్కా నారప్ప, నాయకులు పామిడి సూరి, రామచంద్ర, తలారి నరశింహా, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పుష్పాలంకరణలో శ్రీచక్రభీమలింగేశ్వరుడు

**పెద్దపప్పూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**



మండలంలోని చిన్నపప్పూరు గ్రామ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీచక్రభీమలింగేశ్వరస్వామి సోమవారం ప్రత్యేక పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామివారికి అర్చకులు బాలుస్వామి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. మాఘమాసం మూడవ సోమవారం సందర్భంగా స్వామివారిని వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీఅశ్వత్థ నారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు అశ్వత్థానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.

## అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి ..!

మడకశిర టౌన్ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త


తాసిల్దార్ కరుణాకర్ గౌడ్ కు వినతి పత్రాన్ని అందం చేస్తున్న దృశ్యం

అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ జీవో ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీదేవి, జిల్లాఉపాధ్యక్షురాలు ఉషారాణిలు తెలిపారు. సోమవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి తాసిల్దార్ ఆఫీస్‌కు చేరుకొని అంగన్వాడి వర్కర్ఖి హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కరుణాకర్‌గౌడ్‌కు వినతి పత్రాన్ని అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్‌లు అందించారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, గ్రాడ్యూటీ అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న మొత్తం మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తూ వెంటనే జీవో ఇవ్వాలన్నారు. హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడెన్స్ రూపొందించి అమలు చేయాలన్నారు. సర్వీసులో ఉన్న వారికి దహన సంస్కార ఖర్చులకు రూ.20 వేలు, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు, టీఏ బిల్లులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్టర్ లీడర్లు ఇందిర,గీతబాయి, మంజుల,ఆరిఫా, సుజాత, విజయలక్ష్మి, అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## శివ స్వాములకు అన్నదానం చేసిన జడ్పిటిసి డిసి అశోక్ బ్రదర్స్

సోమందేపల్లి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త


శివయ్య భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్న జడ్పిటిసి డిసి అశోక్ బ్రదర్స్

సోమందేపల్లిలోని వందలాది మంది శివుని దీక్ష తీసుకుని మాల ధారణ గావించుకున్న శివయ్య స్వాములకు సోమవారం స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేసారు మాస్టర్ వీవర్ డిసి వెంకటేష్ కుమారులు జడ్పిటిసి డిసి అశోక్,డిసి మారుతి దంపతులు.శివానగర్ లోని అయ్యప్పస్వామి దేవాలయంలో సోమవారం దీపారాధన చేసి,స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి న అనంతరం శివప్ప స్వాములకు అన్నదానం చేసారు.ఈ సందర్భంగా శివనామ స్మరణతో ఆలయం మారుమూగిపోయింది. ఎన్నో ఏళ్లుగా దైవ కార్యాలతో పాటు, అవసరమైన వ్యక్తులకు ఆపదలు విపత్కర సమయాలలో సమయానుకూలంగా ఆర్థిక సహాయం అందించడం డిసి వెంకటేశులు కుటుంబానికి పెట్టిన పేరు. పలు దేవాలయాలకు ఉచితంగా పెద్ద ఎత్తున విరాళాలు అందించడం ఆ కుటుంబ ప్రత్యేకత. అంతేగాక సోమవారం రాత్రికి తమ ఫ్యాక్టరీలో శివ భజన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిసి వెంకటేష్ కుటుంబాన్ని శివ స్వాములు శివ నామస్మరణతో దీవించారు.

## న్యాయమైన కోర్కెలు తీర్చాలంటూ అంగన్వాడీలు ధర్నా

బత్తలపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త


కోఆర్డినేటర్‌కు వినతి పత్రం అందజేస్తున్న అంగన్వాడీలు

తమ న్యాయమైన కోర్కెలు పరిష్కారంచేయాలని కోరుతూ సిఐటియు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నేతృత్వంలో ప్రాజెక్టు ఆఫీస్ దగ్గర అంగన్వాడీలు ధర్నా నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా అంగన్వా డీలు మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26000/లు ఇన్నాలి. గ్రాట్యూటీ అమలుచెయ్యాలి. రాష్ట్రంలో ఉన్నమొత్తం మినీ సెంటర్ల ను మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తూ వెంటనే జీవో ఇవ్వాలి. హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడెన్స్ రూపొందించి అమలుచెయ్యాలి. సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు చేయాలి. సాధికారత సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులు అనే పదాన్ని తొలిగించాలన్నారు. సర్వీసులో ఉండి చనిపోయిన వారికి దహన సంస్కార ఖర్చులకు 20 వేలు, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. సమ్మెకాలంలో చనిపోయిన వారికి కూడా అమలుచేయా లి. పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు, టిఏ బిల్లులు వెంటనే ఇవ్వాలని, అన్నియాప్లు కలిపి ఒకేయాప్ కింద మార్పుచేయాలని, పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీచేయాలని, మెనూచార్జీలు పెంచాలి. ఉచితంగా గ్యాస్ సరఫరాచెయ్యాలని, వేతనంతోకూడిన మెడికల్ లీవ్ కనీసం 3నెలలుఇవ్వాలని, ప్రీస్కూల్ బలోపేతం చేయాలన్నారు. ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికివందనం పథకాన్ని అమలుచేయాలని, ఐదు సంవవత్సరాల్లోపు పిల్లలందరూ అంగన్వాడీ సెంటర్లో ఉండాలని జీవోఇవ్వాలి, ప్రీస్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్యాలయము కోఆర్డినేటర్ ఓబులమ్మకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రమణ, నారాయణస్వామి, ప్రాజెక్ట్ లీడర్ వాసంతి, సెక్టర్ లీడర్లు రజిత, రజియా, భారతి, ప్రభావతి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైలు కిందపడి, ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తి ని కాపాడిన పోలీసులు..

చెన్నేకొత్తపల్లి, ఫిబ్రవరి, 17(ప్రభాతవార్త


రైలు కింద పడి ఆత్మహత్య చేసుకోలని వెళ్లిన వ్యక్తిని కాపాడిన దృశ్యం

కుటుంబ కలహాల వల్ల ఆత్మహత్య చేనుకోవాలన్న ఆలోచన తో రైల్వే ట్రాక్ పై, రైలు కిందపడి ఆత్మహత్య కు ప్రయత్నించిన ఓ వ్యక్తిని సికేపల్లి పోలీసులు కాపాడిన వైనం చోటుచేసు కుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు,చెన్నైకొత్తపల్లి గ్రామానికి చెందిన ఈ. రామాంజనేయులు అనే వ్యక్తి కుటుంబ కలహాల వల్ల చనిపోవాలని నిర్ణయించుకొని సోమవారం రైల్వే ట్రాక్ వద్దకు వెళ్లారు. ఈ విషయం అతని స్నేహితుడునికి,తెలియడంతో వెంటనే సికేపల్లి ఎస్సై సత్యనారాయణకు ఫోన్ ద్వారా సమాచారాన్ని అందించారు. వెంటనే ఎస్సై అప్రమత్తమై హరి, నరసింహ అనే పోలీసులను లను రైల్వే ట్రాక్ వద్దకు పంపి అతడిని వెంబడించి ప్రాణాపాయం నుండి కాపాడడం జరిగిందని ఎస్ఐ తెలిపారు, ప్రతి ఇంటిలోనూ కుటుంబ గొడవలు ఉంటాయని వాటిని ఎదుర్కొని ధైర్యంగా ఉండాలని ఇలా,ప్రాణాలు తీసుకోకూడదని రామాంజనేయులుకు తెలియజేసి స్టేషన్కు తీసుకువచ్చారు. అనంతరం వారి, కుటుంబ సభ్యులు స్టేషన్కు పిలిపించి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చి రామాంజనేయులు అప్పజెప్పారు దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు, తెలియజేశారు.

## అంగన్వాడీల పలు సమస్యలు వెంటనే పరిష్కరించాలి- సిఐటియు

కనీస వేతనం 26,000 వేలు చెల్లించాలి

మినీ అంగన్వాడీలను మెయిన్ సెంటర్లుగా మార్చాలి


పుట్టపర్తి ప్రాజెక్ట్ సిడిపిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న అంగన్వాడి కార్యకర్తలు.

కొత్తచెరువు ఫిబ్రవరి 17 ప్రభాతవార్త.

శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి సిడిపిఓ కార్యాలయం ముందు ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలు తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. గత ప్రభుత్వంలో అంగన్వాడీలకి వేతనాల పెంపు తదితర సమస్యల కోసం 42రోజులపాటు చరిత్రాత్మక సమ్మె నిర్వహించడం జరిగింది సమ్మె ముగింపు సందర్భంగా అంగన్వాడీలకు 2024 జూలైలో వేతనాలు పెంచుతామని ,ఇతర సమస్యలకు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8నెలలు అయినా నేటి కి సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఫిబ్రవరి 17 సోమవారం పుట్టపర్తి ప్రాజెక్టు కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. సందర్భంగా సిఐటియు ప్రధాన కార్యదర్శి నాగమణి మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలుడిమాండ్లు అంగన్వాడీలకు కనీసవేతనం రూ.26000 /లు ఇవ్వాలి. గ్రాట్యూటీ అమలుచేయాలి. రాష్ట్రంలో ఉన్న మొత్తం మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చుతూ వెంటనే జీవో ఇవ్వాలి. హెల్పర్ల ప్రమోషన్లకు నిర్ధిష్టమైన గైడెన్స్ రూపొందించి అమలుచేయాలి. సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు చేయాలి. సమ్మెకాలంలో చనిపోయిన వారికి కూడా అమలు చేయాలి పెండింగ్‌లోఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి మెనూ చార్జీలు పెంచాలి ప్రభుత్వం మా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పరిష్కరించని పక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సి. శాంతమ్మ బ్యాళ్ల అంజి ముత్యాలు ప్రధాన కార్యదర్శి నాగమణి అంగన్వాడి కార్యకర్తలు పోలీసులు పాల్గొన్నారు.

## సిద్ధరూఢ స్వామి భక్తులచే బిక్షాటన


సిద్దారుడ స్వామి భక్తుల దృశ్యం

అమరాపురం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

మండల పరిధిలో తమ్మడేపల్లి పంచాయతీ పరిధిలో శ్రీ సిద్ధారూడ స్వామి భక్తులు భిక్షాటన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమీప కర్ణాటక రాష్ట్రం సిరా తాలూకా పూజారముద్దనహళ్లి గ్రామంలో వెలిసిన శ్రీ సిద్ధారుడ స్వామి ఆశ్రమం అభివృద్ధి కోసం భక్తాదులచేవిరాళాలు సేకరించడానికి అమరాపురం మాజీ ఎంపీపీ రామిరెడ్డి సమక్షంలో భక్తులు ప్రతి ఇంటింటికి స్వామి వారికి కీర్తనలు పాడుతూ బిక్షాటన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## నేటి నుండి కార్పొరేషన్ రుణాలు కోసం ఇంటర్వ్యూలు

అమరాపురం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

అమరాపురం మండలంలో వివిధ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నేటి నుండి ఎంపీడీవో కార్యాలయం నందు ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రామారావు తెలిపారు. నేడు అమరాపురం కెనరా బ్యాంక్, అమలాపురం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఉదయం 10:30 నుండి, హేమావతి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ బ్యాంక్ పరిధిలో మధ్యాహ్నం 2గంటలకు ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.19న బసవన్నపల్లి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్,20న వలస కెనరా బ్యాంక్ పరిధిలోని అభ్యర్థులకు ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా బిసి ఈ బీసీ కమ్మ రెడ్డి క్షత్రియ వైశ్య బ్రాహ్మణ మేధార కుమ్మరి శాలివాహన కులములతో పాటు కాపు బలిజ కులాలకు చెందిన అర్హత కలిగిన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు జిరాక్స్ కాపీలను తీసుకొని ఇంటర్వ్యూలకు రావాలని ఆయన కోరారు. బీసీ మరియు ఈ బీసీ కులాలకు చెందిన వారు బీఫార్మసీ బి ఫార్మసీ చేసిన అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రైతులు యూనిక్ కోడ్ కార్డును సిద్ధం చేసుకోండి

అగళి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

రైతులకు ఆధార్ కార్డు మాదిరిగానే వ్యవసాయ శాఖ నుంచి సంక్షేమ, అభివృద్ధి కావాలంటే ఈ 12 నెంబర్లతో కూడిన సంఖ్యను వ్యవసాయ శాఖ అందిస్తుందని, ఆ సంఖ్యను పంచాయితీలోని ప్రతి రైతు సేవా కేంద్రానికి వెళ్లి తీసుకోవాలన్నారు. రైతులు తమకు సంబంధించిన ఆధార్, పాస్‌పుస్తకాలను వ్యవసాయశాఖకు అందజేస్తే 12 నెంబర్లు గల కార్డును అందజేస్తురని తెలిపారు. ఈ కార్డు ఉన్న రైతులకు పిఎం క ఇసాన్, రైతు భరోసా, సబ్సిడి రుణాలు, భీమా, ఎరువులు, విత్తనాలు, పనిముట్లు, ట్రాక్టర్లు ఇలాంటివన్నీ రైతులకు అందుతాయని తెలిపారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బెంగళూరులో ఉచిత కంటి ఆపరేషన్లు డాక్టర్: హరిత

తాడిమర్రి ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త)


తాడిమర్రి పి హెచ్ సి లో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య పరీక్షలకు విశేష స్పందన లభించింది. డాక్టర్ హరిత కంటి వైద్య నిపుణులు భరత్ మెడికల్ ఆప్తలమిక్ అధికారిఉరుకుందప్ప డాక్టర్ గోవర్ధన్ నాయుడు మరియు ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి సుమారు 120 మంది హాజరవగా వారిలోకంటి పరీక్షల అనంతరం 30 మంది ఆపరేషన్లకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఆపరేషన్లకు ఎంపికైన వారిని ప్రత్యేక బస్సులో బెంగళూరుకు తరలించి శంకర్ కంటి ఆసుపత్రిలో ఆపరేషన్లు చేయడం జరుగుతుందని అన్నారు. వారికి భోజన వసతి తో పాటు తిరిగి తమ గమ్య స్థానాలకు చేర్చే బాధ్యత తమదే అని అన్నారు.

## నేడు ఆంజనేయస్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట

కనగానపల్లి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని తూముచెర్ల గ్రామంలో నేడు మంగళవారం ఉదయం 7:15 నిమిషాలకు శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ పునః ప్రాణ ప్రతిష్టను పురోహితులు జ్యోసుల వెంకట ప్రదీప్ శర్మ ఆధ్వర్యంలో జరగనున్నాయి. సాయంత్రం 3:15 గంటలకు జ్యోతుల మహోత్సవం 6:30 కు నిమిషములకు ఊరేగింపు కార్యక్రమం జరుగునని అలాగే రాత్రి తొమ్మిది గంటలకు భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు.

## అధికారులతో కళకళలాడిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- నోటీసులు జారీ చేయడంతో దాదాపు అన్ని శాఖల అధికారులు హాజరు

ఉరవకొండ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

వార్త ప్రభావం

పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం


మండల తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక దృశ్యం

అధికారులతో కళకళలాడుతూ కనిపించింది. కార్యక్రమానికి దాదాపు అన్ని శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు. ఈనెల 10వ తేదీన జరిగిన కార్యక్రమానికి ఒక్క వ్యవసాయశాఖ ఏఈఓ మినహా మిగిలిన శాఖలకు చెందిన అధికారులెవరూ హాజరు కాలేదు. ఈ విషయమై 'వార్త'లో 11వ తేదీన "అభాసుపాలవుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక..!" అన్న శీర్షికన ప్రత్యేక కథనం వెలువడంతో జిల్లా అధికారులు తీవ్రంగా స్పందించారు. వారి ఆదేశాల మేరకు మండలంలోని అన్నిశాఖల అధికారులకు సంజాయిషీ అడుగుతూ నోటీసులు జారీ అయ్యాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరు కాకపోతే చర్యలు తప్పవన్న హెచ్చరికలతో అధికారులందరూ హాజరైనట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, ఎంపీడీఓ బి.వి.రవికుమార్, ఏఎస్‌డబ్ల్యూఓ రాంమోహన్, హార్టికల్చర్ అధికారి నెట్టికంఠయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఐజయ్య, ఎంఈఓ ఈశ్వరప్ప, పశు వైద్యురాలు శ్రీవిద్య, సబ్ రిజిస్ట్రార్ హనుమానాయక్, ఏఎస్ఐ శ్రీశైలం, ఆర్అండ్‌బీ ఏఈ కావ్య, ఏవో శుభకర్, ఉపాధి హామీ ఏపీఓ విమల, వెలుగు ఏపీఎం శివయ్య, హౌసింగ్ ఏఈ అశ్వర్థనారాయణ, ఈఓఆర్‌డీ సతీష్‌బాబు, ఐసీడీఎస్, విద్యుత్, ఆర్టీసీ తదితర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## విశిష్ట గుర్తింపు సంఖ్యతోనే రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- విలేఖరులతో ఉరవకొండ మండల వ్యవసాయాధికారి జి.శుభకర్

ఉరవకొండ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త


విలేఖరులతో మాట్లాడుతున్న మండల వ్యవసాయాధికారి జి.శుభకర్

వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరించేందుకు రైతులకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య (యూనిక్ ఐడీ) ఆధార్ తరహాలో కేంద్రం జారీ చేస్తోందని దీన్ని ప్రతి రైతు తప్పక కలిగి ఉండాలని మండల వ్యవసాయాధికారి జి.శుభకర్ సూచించారు. సోమవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. అన్నదాతల సంక్షేమంకోసం, సాగుకు పెట్టుబడి సాయం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను అమలు చేస్తున్నాయని ఈ పథకాల లబ్ధి అర్హులకు మాత్రమే అందేలా, అనర్హులకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వాలు అనేక జాగ్రత్తలు తీసుకొంటున్నాయని అందులో భాగంగానే కేంద్రం విశిష్ట గుర్తింపు సంఖ్యను తీసుకొచ్చిందన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ పేరిట ప్రతి రైతుకు నిర్దిష్ట గుర్తింపు సంఖ్య ఇచ్చే ప్రక్రియ వేగంగా జరుగుతోందన్నారు. సొంత భూమి కల్గిన రైతులు రైతు సేవా కేంద్రాల్లో ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు లింక్ అయిన ఫోన్ నంబర్ ఉన్న మొబైల్, పట్టాదారు పాసుపుస్తకంతో సంప్రదించాలని సూచించారు. రైతు సేవా కేంద్రం సిబ్బంది రైతుల సమక్షంలోనే ఈ విశిష్ట సంఖ్య కోసం కంప్యూటర్‌లో వివరాలు నమోదు చేస్తారని వెంటనే మొబైల్ ఫోన్‌కు ఓటీపీ వస్తుందని ఆ ఓటీపీను సిబ్బందికి తెలియజేస్తే నమోదు ప్రక్రియ పూర్తిఅయి రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను కేటాయిస్తారన్నారు. 14 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్యవల్ల పీఎం కిసాన్ యోజన, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, వ్యవసాయ పరికరాలు, రాయితీలు, పంట నష్టపరిహారం, పెట్టుబడి, ఎరువుల రాయితీ, కనీస మద్దతు ధర, పంటల రుణాలు పొందడం సులభతరం అవుతుందని ఏవో జి.శుభకర్ వివరించారు.

## అనారోగ్యంతో చికెన్ మల్లికార్జున మృతి

గుంతకల్లు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త


మృతి చెందిన మల్లికార్జున (ఫైల్‌ఫోటో)

పట్టణంలోని పాత గుంతకల్లులో నివాసం వుంటున్న చికెన్ కురుబ మల్లికార్జున సోమవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మల్లికార్జున స్థానిక హమాలీ కార్యాలయం ఎదురుగా నాటుకోళ్ల వ్యాపారం చేస్తూ జీవనం సాగించేవాడు. అనారోగ్యం కారణంగా నాలుగు రోజుల నుండి అనంతపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య సువర్ణ, కుమారుడు, కుమార్తె వున్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు 26వేల రూపాయలు వేతనం అమలు చేయాలి

గుడిబండ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:


ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ముందు అమరాపురం,గుడి బండ మండలాలకు చెందిన అంగనవాడి కార్యకర్తలు ఆయాలు కనీస వేతనం 26వేల రూపాయలు అమలు చేయాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, మినీ అంగన్వాడి కేంద్రాలను మెయిన్ సెంటర్లుగా మార్పు చేయా లని,సంక్షేమ పథకాలను అంగన్వాడి కార్యకర్తలకు అమలు చేయాలని,సాధి కారిక సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులు అనే పదాన్ని తొలగించాలని సర్వీసులో ఉండి చనిపోయిన వారికి దహన సంస్కార ఖర్చులకు 20వేల తో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,పెండింగ్ లో ఉన్న సెంటర్ అద్దెల ను వెంటనే ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులను భర్తీ చేయాలని,ఉచితంగా గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయాలని,వేతనంతో కూడి న మెడికల్ సెలవులకు మూడు నెలల జీతం ఇవ్వాలని కోరుతూ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ శాంత లక్ష్మికి వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ లీడర్లు మహదేవమ్మ, లక్ష్మీదేవి,తదితర అంగన్వాడి కార్యకర్తలు,ఆయాలు పాల్గొన్నారు.

## నేటి నుండి 25వరకు అంగన్‌వాడి వర్కర్స్‌కు శిక్షణ

- ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగరాణి

గోరంట్ల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త


శిక్షణా తరగతులపైచర్చిస్తున్న దృశ్యం

మండలంలోని అంగన్‌వాడి వర్కర్లకు మంగళవారం నుండి 25వతేదీ వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగరాణి సోమవారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జ్ఞానజ్యోతి -120 రోజుల శిక్షణలో భాగంగా 18,19,20 తేదీల్లో గోరంట్ల పట్టణంలోని బాలికల ఉన్నతపాఠశాలలో శిక్షణతరగతులు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపా రు. తరువాత తిరిగి22,24,25 తేదీల్లోనూ శిక్షణతరగతులు వుంటాయ న్నారు. అంగన్‌వాడి వర్కలందరూ తప్పక హాజరుకావాలని ఆమె ఆదేశించా రు. ఈశిక్షణ ప్రథమ వారి సహకారంతో సమగ్ర శిక్ష వారు నిర్వహిస్తున్నారు. కావునా గోరంట్ల మండల విద్యాశాఖ అధికారి గోపాల్ సోమవారం ఏర్పాట్లను పరిశీలించారు. అంగన్‌వాడీలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అంగన్‌వాడివర్కర్లు ఎవరూ గైర్హాజరు కాకూడదని సోమందేపల్లి సిడిపిఓ రాజేశ్వరి, ఏసిడిపిఓ గీతాబాయి తెలిపారు. మధ్యాహ్నం భోజనంతో పాటు టీ, స్నాక్స్ వుంటాయని ఆమె తెలిపారు.

## అక్రమ నిర్మాణాలను తొలగించాలని ధర్నా


కమీషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

గుత్తి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని సిపిఐ కాలనీలో మహబూబ్‌సుబాని దర్గా రస్తాలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆ ప్రాంతవాసులు సోమవారం స్థానిక రెవెన్యూ, మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ సర్వే నెంబర్ 624లో 8.69 సెంట్ల విస్తీర్ణంలో గత 46 సంవత్సరాల క్రితం దర్గా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే కాలనీకి చెందిన భాగ్యమ్మ, కళ్యాణి, అవినాష్, అనిల్, హైమావతిలు ఐదు అడుగులు మేర రస్తాను ఆక్రమించి గోడ అక్రమంగా నిర్మించారని ఆ ప్రాంతవాసులు రహమతుల్లా, దాదాఖలందర్, షాషావలి, తదితరులు ఆరోపించారు. స్థలం వివాదాస్పదంగా కోర్టులో వుండగానే వారు కోర్టు దిక్కారానికి పాల్పడ్డారని వారు ఎస్ఐ సురేష్, తహశీల్దార్ ఓబులేసు, మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియాకు వినతిపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్నదే చంద్రబాబు ఆశయం - ఎంఎల్ఏ పల్లె సింధూరరెడ్డి

బుక్కపట్నం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలం జానకంపల్లి వద్ద రూ. 425 కోట్లతో హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం పనుల్లో బాగా వేగం పుంజుకున్నాయని గుర్తు చేశారు . ముఖ్యంగా కరువు ప్రాంతమైన ఉమ్మడి అనంతపురం జిల్లాకు హంద్రీనీవా ప్రాజెక్టు తీసుకురావడానికీ తొలి అధ్యుడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు.అదేవిధంగా సత్యసాయి జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవతో అంతర్జాతీయ కియా కార్ల పరిశ్రమ రాకతో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా గొల్లపల్లి ప్రాజెక్టు నీళ్ల రావడం వల్లనే కియా లాంటి పరిశ్రమలు వచ్చాయన్నారు. కియా, హంద్రీ నీవా ప్రాజెక్టులు ఈ ప్రాంత ప్రజలకు గొప్ప వరమన్నారు. హంద్రీనీవా కాలువ లైనింగ్ చేయడం వల్ల రైతులకు ఎలాంటి నష్టం ఉండదని దీనివల్ల 1 టిఎంసి నీరు పొదుపు అవుతుందన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లో 193 చెరువులతోపాటు రెండు రిజర్వాయర్లు నింపడానికి కాలువల ద్వారా నీరు పారిశుపక్కల ప్రాంతాల భూగర్భ జలాలు పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు దీనివల్ల రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఉమ్మడి జిల్లాలో వీటి వల్ల సుమారు 6లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. రాయలసీమ మరో కోస్తా ఆంధ్రగా మారి దీనివల్ల వ్యవసాయం పండ్ల తోటలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ఇలాంటి మంచి పనులు చేపడుతున్న కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, హంద్రీనీవా ప్రాజెక్టు టిడిపి వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు మానస పుత్రిక అని అభివర్ణించారు. అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి మన చంద్రబాబు నాయుడు అపర భగీరథుడు అని అన్నారు.హంద్రీ నీవా ప్రాజెక్టు రాకతో ఈరోజు అనంతపురం సత్యసాయి జిల్లాల్లో అంతర్జాతీయ పరిశ్రమలు వచ్చాయంటే హంద్రీ నీవా ప్రాజెక్టే కారణమన్నారు. అందుకు ప్రధాన ఆద్యుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషితోనే సాధ్యమైందని అన్నారు. కర్నూలు జిల్లాలోని మాల్యాలనుంచి జీడిపల్లి రిజర్వాయర్కు కృష్ణా జిల్లాలు తీసుకొచ్చి అక్కడి నుంచి రెండో దశలో గొల్లపల్లి ,మారాలా చెర్లోపల్లి రిజర్వాయర్లను నింపితే ఈ ప్రాంత రైతాంగానికి ఎంతో మేలు జరిగి ఇది మరో కోస్తా ఆంధ్రగా మారుతుందనన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని చెరువులకు సరిపడే నీళ్ల తీసుకురావాలి అంటే ఇలాంటి లైనింగ్ పనులు చేయడం వల్ల కొన్ని టీఎంసీలు నీరు పొదుపు అవుతుందని తెలిపారు. ఈ లైనింగ్ పనులను వంద రోజుల్లో పూర్తి చేయాలనే లక్ష్యంతో బిఎస్సార్ కంపెనీ ముందుకు వచ్చిందన్నారు. అదేవిధంగా ఈ నియోజకవర్గంలో హంద్రీనీవా కాలువ వల్ల కొన్నిచోట్ల బ్రిడ్జిలు లేకపోవడంతో రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాటికి బ్రిడ్జిలు సత్వరమే నిర్మించాలని నిర్వాహకులకు సూచించారు. అదేవిధంగా కాలువ ద్వారా చెరువులకు నీళ్ల విడుదల చేసే ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని తెలిపారు. అదేవిధంగా పుట్టపర్తి నియోజకవర్గానికి రెండు త్రాగినీటి ప్రాజెక్టులు తీసుకొచ్చి త్రాగునీటి సమస్య లేకుండా చేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్,బిఆర్ఎస్ డైరెక్టర్ పూర్ణ ప్రసాద్ ప్రతినిధులు వెంకట్రావు మంజునాథ్, స్థానిక ఆర్డిఓ సువర్ణ,ఇరిగేషన్ ఎస్ ఈ స్వరూప్, డి.ఎస్.పి విజయ్ కుమార్ ఇరిగేషన్ ఈఈ మురళి, డి ఈ లు రేణుక వేణుగోపాల్ రెడ్డి ప్రసాద్ రావు ఏఈలు శ్రీకాంత్ రెడ్డి షబానా మధు లక్ష్మీపతి హాథిరాం, మండల కన్వీనర్ మల్లి రెడ్డి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సామకోటి ఆదినారాయణ, టిడిపి నాయకులు గంగాధర్ వెంకటనారాయణ రెడ్డి సుబ్బారెడ్డి బాలు, యశోద, లావణ్య,మంజు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

09ATP27_09ATP27.qxd 17-02-2025 PM 10:29 Page 1



## పశుసంవర్ధక పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ బేష్..!

### మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి



క్రీడల్లో గెలుపు పొందిన పాలిటెక్నిక్ విద్యార్థుల కు అభినందలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

పట్టణంలోని పశుసంవర్ధక పాలిటెక్నిక్ విద్యార్థులు ఈస్ట్ గోదావరి గరివిగిలో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడలు, కల్చ రల్, కార్యక్రమాల్లో క్రీడాలో మడకశిర పశుసంవర్ధక పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచి విజేతలుగా నిలిచారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ శివకుమార్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి దృష్టికి తీసుకువెళ్లారు. సోమవారం పట్టణంలోని బాలాజీ నగర్‌లో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పశుసంవర్తక పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభసాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ఆయన అభినందించారువిజయనగరం జిల్లా గరివిగిలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 10నుంచి 13వరకు క్రీడాపోటీలు నిర్వహించినట్లు తెలిపారు.బాలికలువాలిబాల్, బ్యాంట్మిన్, టేబుల్టెన్నిస్ ప్రథమ స్థానంలోను, అద్దె టిక్స్, ఎలక్యూషన్ షాట్పుట్, డిస్క్ లో తృతీయస్థానం సాధించినట్లు తెలిపారు. బాలుర విభాగంలో బాల్బ్యాట్మింటన్, టేబుల్ టెన్నిస్ లో ప్రథమ స్థానం, క్రికెట్, ఖోఖోలో ద్వితీయ స్థానం, అథ్లెటిక్స్, షాట్పుట్, డిస్కో తృతీయస్థానం సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శివ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగలా వీరనారాయణస్వామికి పూజలు

బత్తలపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



రామాపురం వీరనారాయణస్వామికి పూజలు చేస్తున్న అర్చకులు

మండలంలోని అప్పరాచెరువు గ్రామంలో వీరనారాయణ స్వామికి పూజలు కన్నుల పండుగలా నిర్వహించారు.. గ్రామంలో మూడు రోజులు పాటు వీరనారాయణ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. అందులో భాగంగా ఆదివారం ఉలవ గంపను ఊరేగింపు నిర్వహించారు. సోమవారం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం గ్రామంలో ఊరేగింపు: నిర్వహించారు. అంతకు ముందు సమీపంలోని చిత్రావతి నదిలోకి ఉత్సవ విగ్రహాలను తీసుకెళ్లి అక్కడ ప్రత్యేకాలంకరణలు చేశారు. ఆలయ అర్చకులు వీరనారప్ప వీరనారాయణస్వామికి ప్రత్యేక పూజలు. అర్చనలు చేశారు. ఈ సందర్భంగా సమీప గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సోమవారం రాత్రి గ్రామంలో గ్రామోత్సవం ఆనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు. స్వామి కాపులు తదితరులు పాల్గొన్నారు.

## 5వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

- డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపాల్ కె.ఆర్.ఎల్ జ్ఞానప్రసూన

ఉరవకొండ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కె.ఆర్.ఎల్.జ్ఞానప్రసూన

పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలోగల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 2025-26 సంవత్సరానికి బ్రాగ్‌సెట్-2025 ప్రవేశ పరీక్ష ద్వారా ఇంగ్లీష్ మాధ్యమంలో 5వ తరగతి, ఇంటర్మీడియట్ మోదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతోందని ప్రిన్సిపాల్ ఆర్.కె.ఎల్.జ్ఞానప్రసూన తెలిపారు. సోమవారం స్థానిక గురుకులంలో ఆమె విలేఖరులతో మాట్లాడారు. దరఖాస్తులను మార్చి 6వ తేదీ వరకు ఆన్‌లైన్ ఎపిబిఆర్ఎజిసిఇటి.ఎపిసిఎఫ్ఎస్ఎస్.ఇన్‌లో స్వీకరిస్తారన్నారు. 5వ తరగతి ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 6న ఉదయం 10 గంటల నుండి మధ్యాన్నం 12 గంటల వరకు, ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష అదేరోజు మధ్యాన్నం 2 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు జరుగుతుందన్నారు. 5వ తరగతిలో 80 సీట్లు, ఇంటర్ మోదటి సంవత్సరంలో ఎంఈసీలో 40, సీఈసీలో 40 సీట్లు ఉన్నాయన్నారు. ఇతర వివరాలకు సెల్ నంబర్లు 95735 82804, 94903 63701కు సంప్రదించాలని ప్రిన్సిపాల్ ఆర్.కె.ఎల్.జ్ఞానప్రసూన సూచించారు.

## వీరశైవ సంక్షేమ సమాజం నూతన కమిటీకే సర్వ హక్కులు

- పాత కమిటీ ఆధ్వర్యంలో స్థలాల రిజిస్ట్రేషన్లను అనుమంతించొద్దు
- సబ్ రిజిస్ట్రార్ హనుమానాయక్‌కు వీరశైవ సంక్షేమ సమాజం వినతి



సబ్ రిజిస్ట్రార్ హనుమానాయక్‌కు వినతిపత్రం అందిస్తున్న వీరశైవ సంక్షేమ సమాజం బాధ్యులు

ఉరవకొండ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని సర్వే నంబర్ 473.ఎ1ఎ2లోని 16.78 ఎకరాల భూమిపై తాలుకా వీరశైవ సంక్షేమ సమాజం నూతన కమిటీకే సర్వహక్కులు ఉన్నాయని పాత కమిటీకు స్థలాలు అమ్మడానికి, రిజిస్ట్రేషన్ చేయడానికి ఎలాంటి హక్కులు లేవని ఈ విషయాన్ని గమనించి పాత కమిటీచే రిజిస్ట్రేషన్లు చేయవద్దని వీరశైవ సంక్షేమ సంఘం నూతన కమిటీ బాధ్యులు సోమవారం సబ్ రిజిస్ట్రార్ హనుమానాయక్‌కు వినతిపత్రం అందించారు. కరిబసవరాజేంద్ర మహాస్వామి గవిమఠ సంస్థానం వీరశైవ సంక్షేమ సమాజంకు 16.78 ఎకరాల భూమి విక్రయించగా ఆ భూమి పూర్తిగా లేఅవుట్ అయిందన్నారు. ఇందులో పాత కమిటీవారు క్రయ, విక్రయాలు చేయగా మిగిలిన స్థలాలు అమ్మడానికి, రిజిస్ట్రేషన్ చేయడానికి ఈ ఏడాది జనవరి 21 నుండి పూర్తిగా కొత్త కమిటీకే సర్వహక్కులు ఉన్నాయని సబ్ రిజిస్ట్రార్‌కు వివరించారు. పాత కమిటీ వారు ఎవరైనా స్థలాలు అమ్మి రిజిస్ట్రేషన్ల కోసం వస్తే చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సంక్షేమ సమాజం ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షులు పాటిల్ నాగన్నగౌడ్, ఉపాధ్యక్షులు మఠం నందినియోగేష్, కార్యదర్శి పాటిల్ నిరంజన్‌గౌడ్, సహాయ కార్యదర్శి జీర్ల బొల్లప్ప, కోశాధికారి దేశాయి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలను మూడో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

- సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి అమలు చేయాలి
- గుజరాత్ హైకోర్టు తీర్పు దేశమంతా అమలు చేయాలి
- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్
- ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు అంగన్‌వాడీల ధర్నా



ఐసీడీఎస్ ఉరవకొండ ప్రాజెక్టు కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు, సీఐటీయు నాయకులు

ఉరవకొండ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

అంగన్‌వాడీలను మూడో తరగతి ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు పెంచి సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్ల గౌరవాధ్యక్షులు ఎస్.నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్లలో (సీఐటీయు) ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు అంగన్‌వాడీలు సోమవారం ధర్నా నిర్వహించగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్‌వాడీలకు వేతనాలు పెరుగలేదన్నారు. వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం కోసం 42 రోజులపాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించగా సమ్మె ముగింపు సందర్భంగా 2024 జూలైలో వేతనాలు పెంచుతామని, ఇతర సమస్యలు పరిష్కరిస్తామని మినిట్స్ ఇచ్చారన్నారు. అయినా నేటి వరకు సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం 26,000 రూపాయలు అందించాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తూ వెంటనే జీవో ఇవ్వాలన్నారు. హెల్పర్ల పదోన్నతులకు నిర్దిష్టమైన గైడ్‌లెన్స్ రూపొందించి అమలు చేయాలని, సంక్షేమ పథకాలు అంగన్‌వాడీలకు అమలు చేసి సాధికారత సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులు అనే పదాన్ని తొలగించాలన్నారు. సర్వీసులో ఉండి చనిపోయిన వారికి దహన సంస్కార ఖర్చులకు 20వేలు, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, సమ్మె కాలంలో చనిపోయిన వారికి కూడా ఇదే అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దెలు, టి.ఎ. బిల్లులు వెంటనే ఇవ్వాలని, అన్ని యాప్లు కలిపి ఒకే యాప్‌గా మార్పు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 164 సూపర్‌వైజర్ పోస్టులు భర్తీ చేయాలని, మెనూ చార్జీలు పెంచాలని, ఉచిత గ్యాస్ సరఫరా చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ కనీసం నెలలు ఇవ్వాలన్నారు. ప్రీ స్కూల్ బలోపేతం చేసి, ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని, 5 సంవత్సరాల్లోపు పిల్లలందరూ అంగన్‌వాడీ సెంటర్లో ఉండాలని జీవో ఇవ్వాలని, ప్రీ స్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ధనలక్ష్మి, విజయ. సత్యవతి, కౌలు రైతు సంఘం నాయకులు రంగారెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ హరిజన హాస్టల్ స్థలానికి హద్దులు నిర్ణయించి రాళ్ళు పాతారు..!

- తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, సీఐ బి.మహానందితో కమిటీ ప్రతినిధుల చర్చ



తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, సీఐ బి.మహానందితో చర్చలు జరుపుతున్న గాంధీ హరిజన హాస్టల్ కమిటీ సభ్యులు

ఉరవకొండ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



హరిజన హాస్టల్ స్థలానికి హద్దులు నిర్ణయించి రాళ్లు పాతిన దృశ్యం

ఉరవకొండ పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ పక్కనగల గాంధీ హరిజన హాస్టల్‌కు సంబంధించి స్థలానికి హాస్టల్ కమిటీ సభ్యులు సోమవారం కొలతలు వేసి హద్దులు నిర్ణయించి రాళ్ళు పాతారు. ముందుగా ప్రకటించిన విధంగా పట్టణ, చుట్టుప్రక్కల గ్రామాల నుండి పెద్దఎత్తున దళిత, గిరిజన సంఘాలు, విద్యార్థి, కార్మిక సంఘాలు, మేధావులు తరలిరాగా ఈ కార్యక్రమం కొనసాగింది. అనంతరం మండల తహశీల్దార్ కార్యాలయం చేరుకున్న హాస్టల్ కమిటీ సభ్యులు తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, సీఐ బి.మహానందితో సుదీర్ఘ చర్చలు జరిపారు. గత 1941లో ఏవిధంగా అయితే రిజిస్టర్ అయిందో అదే ప్రకారం గాంధీ హరిజన హాస్టల్, ఉరవకొండ బీద విద్యార్థుల సహాయ సంఘంకు ఆ స్థలం చెందే విధంగా వెబ్ ల్యాండ్‌లో కనబరచాలని కోరారు. సర్వే నంబర్ 5 ఎల్‌పి నంబర్ 9/92 లేఅవుట్ ఆధారంగా 533బి1లో 1.04 ఎకరాలు, స్థలాన్ని ఆక్రమించిన వారిని వెంటనే అరెస్టు చేయాలని లేనిపక్షంలో నియోజకవర్గస్థాయిలో భారీ ఎత్తున పోరాటాలు చేస్తామన్నారు. తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా స్పందిస్తూ రెవెన్యూ రికార్డుల ఆధారంగా స్థలం వివరాలను హాస్టల్ కమిటీకు వివరించారు. రెండు వారాల్లో సమస్యను పరిష్కరిస్తామని తహశీల్దార్ హామీ ఇచ్చారని హాస్టల్ కమిటీ తెలిపింది.

## నేడు బూదగవి సూర్యనారాయణస్వామి ఆలయ హుండీల లెక్కింపు

-సమూహ ఆలయాల కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్

ఉరవకొండ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని బూదగవి గ్రామంలోగల ప్రసిద్ధ సూర్యనారాయణస్వామి ఆలయంలో మంగళవారం హుండీల లెక్కింపు నిర్వహిస్తున్నట్లు సమూహ ఆలయాల కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివారికి భక్తులు హుండీ ద్వారా సమర్పించిన కానుకలను ఉదయం 11 గంటల నుండి లెక్కించి వచ్చిన మొత్తాన్ని బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఆయన వివరించారు.

## గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కంబదూరు ,ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

మండలంలోని తిమ్మాపురంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఐదో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ విజయలక్ష్మి సోమవారం మీడియాకు తెలిపారు. 202526 సంవత్సరానికి బి.ఆర్ ఏజీ సెట్ 2025 ప్రవేశ పరీక్ష ద్వారా ఇంగ్లీష్ మీడియం లో ఐదో తరగతిలో 80 సీట్లు, ఇంటర్మీడియట్ బైపీసీలో 40 , ఎంపీసీలో 40 సీట్లు భర్తీ చేస్తామని పేర్కొన్నారు. మార్చి 6 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. మరిన్ని వివరాలకు 97045 50138 నెంబర్ లో సంప్రదించాలని సూచించారు.

## ఆధ్యాత్మిక చింతనతో పాప పరిహారం..బండి కిష్టప్ప

### శివ పూజ మండల దీక్ష ఊరేగింపు..

రాయదుర్గం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:



శివ స్వాముల ఊరేగింపు కార్యక్రమంలో వాల్మీకీ సంఘం అధ్యక్షులు

శివ పూజ మండల దీక్ష ఊరేగింపు కార్యక్రమంలో రాయదుర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప పాల్గొని శివయ్య చిత్రపటానికి పూజలు చేయించారు. సోమవారం రాయదుర్గం పట్టణంలో శివ మాలాధారణ స్వాములు టీచర్స్ కాలనీలోని ఓంకారేశ్వర స్వామి దేవస్థానం నుండి నిర్వహించిన శివ పూజ మండల దీక్ష కార్యక్రమానికి శివ స్వాముల ఆహ్వానం మేరకు ఊరేగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన స్వాములతో మాట్లాడుతూ అధ్యాత్మిక చింతనతో పాప పరిహారం అభిసస్తుందని దీంతో ముక్తి, మోక్షం సాధ్యమవుతుందని నాడు యోగీశ్వరులు తపస్సుతో సాధించిన కర్మలను నేడు మానవులకు దీక్షలు, పూజలతో సిద్దిస్తారని ఆయన తెలిపారు. ఆర్థికంగా సాధించలేని మనశ్శాంతిని దైవచింతనతో పొందొవచ్చని సాటి మానవులకు అందించే సహాయ సహకారాలతో మావవ సేవతో మాధవ సేవ అభిస్తుందని ఆయన స్వాములకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి సభ్యులు అజయ్ టైలర్ రఘు, మిత్రులు విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్, లక్ష్మీనారాయణ, హరాలీ యునియన్ సభ్యులు బండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నామకరణం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి

గుడిబండ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:



చిన్నారిని ఆశీర్వదిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని బాలేపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు మంజునాథ్ కుమారుడి నామకరణ మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర తెదేపా ఉపాధ్యక్షు డు, మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు చిన్నారిని ఆశీర్వాదించారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు మద్దనకుంటప్ప,స్థానిక సర్పంచ్ నారాయణప్ప,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్,మడకశిర టిఎన్టియుసి అధ్యక్షుడు బాలేపల్లి రాజు,లాయర్ శివకుమార్, మాజీ ఎంపీటీసీ పురుషోత్తం, రాజేంద్ర, షబ్బీర్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసి కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు 19న ఇంటర్వ్యూలు

గుడిబండ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:



ఎంపిడిఓ గంగాధర్

మండల వ్యాప్తంగా బీసీ, కాపు,బలిజ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 19వ తేదీన ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గుడిబండ,మందలపల్లి కెనరా బ్యాంక్, మేనేజర్లు, రాళ్లపల్లి మోరబాగల్ యూనియన్ బ్యాంక్ మేనేజర్లు హాజరవ్వాలని కోరారు. అలాగే మండల వ్యాప్తంగా బీసీ కార్పొరేషన్ రుణాల కోసం దాదాపు 340 దరఖాస్తులు వచ్చాయని ఆయన వెల్లడించారు. రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆధార్ కార్డ్,రేషన్ కార్డ్,కులధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం తో పాటు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న పత్రాలను ఇంటర్వ్యూకు తీసుకురావాలని తెలిపారు.

## రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోండి ఎఓ వీరనరేష్

గుడిబండ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:



రైతు నమోదు ప్రక్రియను చేస్తున్న ఎఓ

మండల పరిధిలోని వెూరబాగల్, గుణే మోరబాగల్, జంబల బండ గ్రామాలలో రైతు సేవ కేంద్రంలో రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వీర నరేష్ మాట్లాడుతూ మండలంలోని భూమి ఉన్న ప్రతి ఒక్క రైతు కూడా తమ పరిధిలో ఉన్న రైతు సేవ కేంద్రాలను సందర్శించి రైతు సేవ కేంద్రం అధికారి ద్వారా ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిచేసుకుని 11 అంకెల విశిష్ట నెంబరును పొందాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం అధికారులు నరసింహమూర్తి, నాగేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## 60సంవత్సరాలు పైబడి ఉన్న ఈ భూములకు నూతన పట్టా పాస్‌బుక్స్ అనుమతించాలని కలెక్టర్‌కు వినతి.

గుమ్మఘట్ట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:



23వ సర్వే నెంబర్ పట్టాలు చేయించమని కలెక్టర్‌కు అర్జీఇస్తున్న దృశ్యం.

రాయదుర్గం పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, ఐఏఎస్ మరియు ప్రభుత్వ విప్,రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులుకి పట్టా పాస్‌పుస్తకాలు మంజూరు చేయాలని మండలంలోని గోనబావి గ్రామానికి ఎందిన ఎస్సీ కమ్యూనిటికి పకీరప్ప కుమారులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామ చివరలో 23వ సర్వే నెంబర్ వద్ద మా పితురులు మాకు అప్పగించిన భూమి ఈ రోజు వరకు మేము సాగులోనే ఉన్నామని, గత 60సంవత్సరాల పైబడి మేము అనుభవంలో ఉన్నామని, ఇందుకు సంబంధించిన ఆధారాలు ఉన్నాయని, మాకు పాస్‌బుక్స్ రాలేదని, అనేక సంవత్సరాల నుండి కార్యాలయాల చుట్టు తిరుగుతున్నామని, ఇంక మాకు పరిష్కారం కాలేదని, మాకు రెండో అన్నదమ్ములు ఆటంక పరుస్తున్నారన్నారు. మా తాత మొదలుకొని ఇప్పుడు మేము నాల్గవ తరుము వారుగా పైబడి మాకు పాస్‌బుక్స్ కాలేదని, గత సంవత్సరంలో ప్రభుత్వం ద్వారా సర్వే కూడా చేయించుకున్నామన్నారు. అన్ని ఆధారాలు ఉన్నాయని, అర్జీ రూపంలో తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. మాకు చెందిన భూములకు నూతనంగా పట్టాపాస్‌బుక్స్ మంజూరు చేయాలని కోరారు. కావున కలెక్టర్, ప్రభుత్వ విప్ ఈ సమస్యను అధికారులకు ఆదేశాలు ఇస్తామని సానుకూలంగా చెప్పినట్లు తెలిపారు.

## గోరంట్ల మండలంలో 76లోన్లకు 722 మంది దరఖాస్తు

- వివిధ కార్పోరేషన్ల కింద మొదటి రోజు 400 దరఖాస్తుల పరిశీలన

గోరంట్ల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

రాష్ట్ర ప్రభుత్వం బిసి కార్పొరేషన్ల కింద వివిధ రకాల ప్రోత్సహక రుణాల మంజూరు చేస్తూ గోరంట్ల మండలానికి 76 యూనిట్లు మంజూరు చేయడంతో 722 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఎంపిడిఓ నరేంద్రకుమార్ తెలిపారు. ఇందులో భాగంగా దరఖాస్తుదారుల సర్టిఫికెట్ల పరిశీలనలో భాగంగా సోమవారం మండలంలోని నాలుగు బ్యాంకుల పరిధిలో సంబంధిత అధికారులు 400 దరఖాస్తులను పరిశీలించారు. ఇందులో భాగంగా గోరంట్ల పట్టణంలోని గ్రామీణ బ్యాంకుకు సంబంధించి 86 మంది బిసి రుణాల సర్టిఫికెట్లు, 11 కాపు రుణాల సర్టిఫికెట్లు, మూడు ఈబిసి రుణాల సర్టిఫికెట్లు, అలాగే బూదిలి గ్రామీణ బ్యాంకు పరిధిలో 44 బిసిలు, 10 కాపు రుణాలు, రెండు ఈబిసి అలాగే గౌనివారిపల్లి గ్రామీణ బ్యాంకు పరిధిలో బిసి, ఈబిసి కింద 38 దరఖాస్తులు, మూడు కాపు రుణాల దరఖాస్తులను అలాగే గోరంట్ల భారతీయ స్టేట్ బ్యాంక్ పరిధిలో 184 బిసి దరఖాస్తులను 6 ఈబిసి దరఖాస్తులను, 13 కాపు రుణాల దరఖాస్తులను ఆయా బ్యాంకు అధికారులు మండల పరిషత్ కార్యాలయం అధికారులు పరిశీలించారు. అలాగే మంగళవారం వానవోలు గ్రామీణ బ్యాంకు, గోరంట్ల కరూర్ వైశ్యబ్యాంకు, గోరంట్ల, పాలసముద్రం కెనరా బ్యాంకు పరిధిలో దరఖాస్తు చేసుకున్న వారి పత్రాలను పరిశీలిస్తామన్నారు.

## గుత్తికోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచాలి

గుత్తి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



ఎంపి లక్ష్మినారాయణకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

చారిత్రాత్మకంగా పలు రాజవంశాలు పరిపాలించిన గుత్తి కోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని గుత్తికోట సంరక్షణ సమితి అధ్యక్షులు విజయభాస్కర్ చౌదరి అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణను కోరారు. సమితి ఆధ్వర్యంలో సోమవారం ఎంపిని కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించారు. గుత్తికోట అభివృద్ధికై తాను పార్లమెంట్‌లో 50 కోట్ల నిధులు కేటాయించాలని కోరానని ఎంపి గుర్తు చేశారు. భవిష్యత్తులో కోట అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణరెడ్డి, సుధాకర్‌నాయుడు, పద్మావతిరెడ్డి, బాబాసాహెబ్, దస్తగిరి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## అడవులకు నిప్పు బాధాకరం

- వన్యప్రాణుల రక్షణ మనందరి బాధ్యత - జిల్లా ఎస్పి వి.రత్న

పుట్టపర్తి(కల్చరల్), ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



ఎస్పి వి.రత్న

కొంత మంది ఆకతాయిలు, అవగాహన రాహిత్యంతో గొర్రెలు, పశువుల కాపరులు అడవులకు నిప్పు పెట్టడం బాధాకరమని జిల్లా ఎస్పీ వి.రత్న ఆవేదన వ్యక్తంచేస్తూ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆకతాయిల చేష్టల వల్ల దట్టమైన అడవులు అంతరించిపోతున్నాయన్నారు. వన్యప్రాణులు వందల సంఖ్యలో అగ్నికి ఆహుతై పోతున్నాయని, ఫలితంగా పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. ముఖ్యంగా ఉద్యాన రైతులు, పశుపోషకులు అడవులు అగ్నికి ఆహుత అవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అడవులను, పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని ఎస్పీ పిలుపునిచ్చారు. అందరూ అడవులను కాపాడాలని అడవులకు నిప్పు పెట్టే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

## పిటిషన్లపై విచారించి చట్టపరిధిలో న్యాయం చేయండి - జిల్లా ఎస్పీ వి.రత్న

పుట్టపర్తి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పి వి.రత్న

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కు వచ్చిన పిటీషనర్లతో మర్యాదగా వ్యవహరించి చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ వి. రత్న ఆదేశించారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీసు కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన "ప్రజాఫిర్యాదుల పరిష్కారవేదిక"కు 75 పిటీషన్లు వచ్చాయి. జిల్లా ఎస్పీ వి.రత్న జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజలతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్‌చేసి సదరుఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, సైబర్ నేరాలు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు మహిళా డిఎస్పి ఆదినారాయణ, ఏ ఆర్ డి ఎస్ పి శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమంజునాథ స్వామి ధ్వజస్థంభ ప్రతిష్టాపన మహోత్సవం

బెలుగుప్ప, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



ద్వజస్తంభంను ప్రతిష్టించిన భక్తాదులు

మండల కేంద్రంలోని శ్రీ మంజునాథ దేవాలయం నిర్మాణం జరిపి 60 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శ్రీ మంజునాథవారి నూతన ధ్వజస్తంభంను సోమవారం వేదపండితులు బ్రహ్మశ్రీశ్రీరంగం సర్వమనోహర్ తంత్రి అమృతాస్త్రాలతో ధ్వజస్తంభాన్ని అధిక సంఖ్యలో భక్తాదుల నడుమ ప్రతిష్టించారు. ఉదయాన్నే మహాగణపతి హోమం, మృత్యుంజయ హోమం, మహాసుదర్శన హోమం, నవగ్రహ ప్రతిష్ట, పూర్ణాహుతి, మంగళహారతి, శ్రీ మంజునాథస్వామివారికి అభిషేకం, బ్రహ్మకళశ అభిషేకం, మహా మంగళహారతి, అన్నదాన వితరణ జరిగింది. ఈ కార్యక్రమానికి బెలుగుప్ప గ్రామంలో అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.




## బ్యాడ్మింటన్ ఛాంపియన్‌గా ఇండొనేసియా

### 3-1తో చైనా ఓటమి

**న్యూఢిల్లీ:** ఆసియా మిక్స్‌డ్ టీమ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో ఇండోనే సియా జట్టు తొలిసారి విజేతగా అవతరించింది. డిఫెండింగ్ చాంపియన్ చైనా జట్టుతో చైనాలోని కింగ్డావోలో జరిగిన ఫైనల్లో ఇండోనేసియా 3-1తో నెగ్గింది. తొలి మ్యాచ్‌గా జరిగిన మిక్స్‌డ్ డబుల్స్‌లో రివాల్డీ- ఫాదియా జంట 21-11, 21-13తో జువాన్-మెంగ్ యింగ్ జోడీని ఓడించడంతో ఇండోనేసియా 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఇక రెండో మ్యాచ్‌గా జరిగిన పురుషుల సింగిల్స్‌లో ఫర్హాన్ 21-15, 21-13తో హు జె ఆన్‌ను ఓడించడంతో ఇండోనేసియా ఆధిక్యం 2-0కు పెరిగింది. మూడో మ్యాచ్‌గా జరిగిన మహిళల సింగిల్స్‌లో జు వెన్ జింగ్ 21-12, 21-13తో కుసుమ వర్ధినిపై గెలవడంతో చైనాకు తొలి విజయం దక్కింది. నాలుగో మ్యాచ్‌గా జరిగిన పురుషుల డబుల్స్‌లో షోహిబుల్ ఫిక్రి-డానియల్ మారిన్ట్ జోడీ 21-15, 21-9తో చెన్ జుజున్-హువాంగ్ ది (చైనా) ద్వయంపై గెలిచి ఇండోనేసియాకు టైటిల్‌ను ఖరారు చేసింది.



## ప్రొ హాకీ లీగ్‌లో భారత్ జట్లకు మిశ్రమ ఫలితాలు

**ఢిల్లీ:** అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్ఐహెచ్) ప్రొ హాకీ లీగ్‌లో భాగంగా జరిగిన మ్యాచ్‌ల్లో భారత జట్లకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. ముందుగా భువనేశ్వర్‌లో జరిగిన భారత మహిళల జట్టు షూటౌట్‌లో 1-2తో ఇంగ్లండ్ జట్టు చేతిలో ఓడిపోగా, అనంతరం భారత పురుషుల జట్టు 2-0 గోల్స్ తేడాతో స్పెయిన్ జట్టుపై విజయం సాధించింది. భారత జట్టు తరఫున మన్దీప్ సింగ్ (32వ నిమిషంలో), దిల్‌ప్రీత్ సింగ్ (39వ నిమిషంలో) ఒక్కో గోల్ చేశారు. అలాగే ఇంగ్లండ్-భారత్ మహిళల జట్ల మధ్య జరిగిన మరో మ్యాచ్‌లో నిర్ణీత సమయం ముగిశాక రెండు జట్లు 2-2తో సమంగా నిలిచాయి. భారత్ తరఫున నవనీత్ కౌర్ (53వ నిమిషంలో), రుతుజా (57వ నిమిషంలో), ఇంగ్లండ్ తరఫున పెయిజ్ గిలోట్ (40వ నిమిషంలో), టెసా హువార్డ్ (56వ నిమిషంలో) ఒక్కో గోల్ నమోదు చేశారు. ఈ నేపథ్యంలో విజేతను నిర్ణయించేందుకు షూటౌట్ నిర్వహించారు. తొలి ఐదు షాట్లు ముగిశాక రెండు జట్లు 1-1తో సమంగా నిలిచాయి. ఆ తర్వాత ఆరో షాట్లో రెండు జట్ల క్రీడాకారిణులు విఫలమయ్యారు. ఏడో షాట్లో భారత ప్లేయర్ లాల్‌రెమ్‌సియామి గురి తప్పగా ఇంగ్లండ్ ప్లేయర్ సోఫీ హామిల్టన్ బంతిని లక్ష్యానికి చేర్చడంతో భారత్‌కు ఓటమి ఖరారైంది.

# ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక వికెట్ల హీరోలు




### టాప్ 5లో భారత్‌కు స్థానం నిల్

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ-2025కు కౌంటౌండన్ ప్రారంభమైంది. మరో 24 గంటల్లో ఈ టోర్నమెంట్ మొదలు కానుంది. ఈ నెల 19 నుంచి స్టార్ట్ అయే ఈ టోర్నీకి పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనుంది. పాకిస్థాన్, దుబాయ్ వేదికగా మ్యాచ్‌లు జరగనున్నాయి. టీమిండియా తమ తొలి మ్యాచ్‌ను 20న బంగ్లాదేశ్‌తో ఆడనుంది. 23న పాకిస్థాన్‌తో తలపడనుంది. అయితే ఇప్పటి వరకు జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీల్లో చాలా మంది బౌలర్లు అద్భుత ప్రదర్శన కనబర్చారు. వారిలో అత్యధిక వికెట్లు తీసిన టాప్ 5 బౌలర్లలో భారత్‌కు స్థానం దొరకలేదు. న్యూజిలాండ్ ఆటగాడు కైల్ మిల్స్ 28 వికెట్లతో నంబర్ వన్ ప్లేస్‌లో ఉన్నాడు. 2002 నుంచి 2013 మధ్య జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీల్లో 15 మ్యాచ్‌లు ఆడిన మిల్స్ 17.25 యావరేజ్‌తో 28 వికెట్లు పడగొట్టాడు. రెండు సార్లు 4 వికెట్ల హాల్ సాధించాడు. ఎకానమీ 4.29గా ఉంది. ఇక రెండు స్థానంలో శ్రీలంక దిగ్గజ మాజీ బౌలర్ లసిత్ మలింగా ఉన్నాడు. తన వేగంతో, ప్రత్యేకమైన బౌలింగ్ శైలితో గుర్తింపు తెచ్చుకున్న మలింగా 2006 నుంచి 2017 మధ్య ఛాంపియన్స్ ట్రోఫీల్లో 16 మ్యాచ్‌లు ఆడాడు. అందులో 30.64 యావరేజ్‌తో 25 వికెట్లు పడగొట్టాడు. రెండు సార్లు 4 వికెట్ల హాల్ సాధించాడు. ఎకానమీ వచ్చేసి 5.31గా ఉంది. మూడో స్థానంలో కూడా మరో శ్రీలంకన్ ఆటగాడే ఉన్నాడు. అతను మరెవరో కాదు దిగ్గజ బౌలర్ ముత్తయ్య మురళీధరన్. ఈ లెజెండ్ 1998 నుంచి 2009 మధ్య జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీల్లో 17 మ్యాచ్‌లు ఆడి 20.16 యావరేజ్‌తో 24 వికెట్లు సాధించాడు. రెండు స్లారు నాలుగు వికెట్ల హాల్ సాధించాడు. ఇతని ఎకానమీ 3.60గా ఉంది. ఇక నాలుగో స్థానంలో ఆస్ట్రేలియా దిగ్గజ ఫాస్ట్ బౌలర్ బ్రెట్ లీ నిలిచాడు. లీ 2000 నుంచి 2009 మధ్య కాలంలో 16 ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లు ఆడాడు. 26.86 యావరేజ్‌తో 22 వికెట్లు సాధించాడు. బెస్ట్ స్టాట్స్ వచ్చేసి ఓ మ్యాచ్‌లో 38 పరుగులు ఇచ్చి 3 వికెట్లు సాధించాడు. ఎకానమీ 4.79గా ఉంది. ఐదో స్థానంలోనూ మరో ఆస్ట్రేలియన్ ఆటగాడే ఉన్నాడు. అతనే ది గ్రేట్ గ్లెన్ మెక్‌గ్రాత్. ఫర్ఫెక్ట్ లైన్ అండ్ లెంత్ బౌలింగ్‌కు పెట్టింది పేరైన మెక్‌గ్రాత్ 2000 నుంచి 2006 మధ్య జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీల్లో 12 మ్యాచ్‌లు ఆడి 19.61 యావరేజ్‌తో 21 వికెట్లు సాధించాడు. ఒక మ్యాచ్‌లో 5 వికెట్ల హాల్ సాధించాడు. అతని ఎకానమీ వచ్చేసి 4.03గా ఉంది.

## రెండో వన్డేలో.. ప్రతీకారం తీర్చుకున్న ఐర్లాండ్

### ఆరు వికెట్ల తేడాతో జింబాబ్వే ఓటమి

**న్యూఢిల్లీ:** తొలి వన్డేలో జింబాబ్వే చేతిలో ఎదురైన పరాభవానికి ఐర్లాండ్ ప్రతీకారం తీర్చుకుంది. రెండో వన్డేలో ఐర్లాండ్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే 49 ఓవర్లలో 245 పరుగులకు ఆలౌటైంది. వెస్లీ మెదెవెరె (61), సికందర్ రజా (58) అర్ధ సెంచరీలతో రాణించి జింబాబ్వేకు గౌరవప్రదప్రమైన స్కోర్ అందించారు. వెల్లింగ్టన్ మసకద్జ (35), బ్రియాన్ బెన్నెట్ (30) ఓ మోస్తరు స్కోర్లు చేయగా, బెన్ కర్రన్ (18), కెప్టెన్ క్రెయిగ్ ఎర్విన్ (4), జోనాథన్ క్యాంప్బెల్ (2), టిమరుమణి (0), ముజరబా నీ (0), ట్రెవర్టర్ గ్వాండు (2) నిరాశపరిచారు. ఐర్లాండ్ బౌలర్లలో మార్క్ అడైర్ నాలుగు, కర్టిస్ క్యాంఫర్ మూడు వికెట్లు తీసి జింబాబ్వే పతనాన్ని శాశించారు. హ్యూమ్, జాషువ లిటిల్, ఆండీ మెక్‌బ్రైన్ తలో వికెట్ పడగొట్టారు. ఇక 246 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఐర్లాండ్, 48.4 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. ఓపెనర్ పాల్ స్టిర్లింగ్ (89), వన్‌డౌన్ బ్యాటర్ కర్టిస్ క్యాంఫర్ (63) అర్ధ సెంచరీలతో రాణించి ఐర్లాండ్ విజయానికి గట్టి పునాదాలు వేశారు. లోర్కాన్ టక్కర్ (36 నాటౌట్), జార్జ్ డాక్రెల్ (20 నాటౌట్) ఐర్లాండును విజయతీరాలకు చేర్చారు. ఐర్లాండ్ ఇన్నింగ్స్‌లో ఆండ్రూ బల్బిర్నీ (11), హ్యారీ




టెక్టార్ (7) తక్కువ స్కోర్లకే ఔటయ్యారు. జింబాబ్వే బౌలర్లలో గ్వాండు 2, నగరవ, ముజరబానీ తలో వికెట్ పడగొట్టారు. ఈ గెలుపుతో ఐర్లాండ్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో జింబాబ్వే ఆధిక్యాన్ని 11కి తగ్గించింది. ఈ సిరీస్‌లో నిర్ణయాత్మక మూడో వన్డే ఈ నెల 18న జరుగనుంది.



## ఉమెన్ ప్రీమియర్ లీగ్‌లో.. బోణీ కొట్టిన గుజరాత్ జెయింట్స్

### యుపి వారియర్స్ ఆరు వికెట్ల తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)-2025లో గుజరాత్ జెయింట్స్ బోణీ కొట్టింది. యూపీ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 6వికెట్ల తేడాతో గుజరాత్ తొలివిజయం సాధించింది. కాగా ఆర్సీబీతో జరిగిన మొదటి మ్యాచ్‌లో గుజరాత్ ఓటమి పాలైంది. దీంతో రెండో మ్యాచ్‌లో యూపీ వారియర్స్‌తో జరిగిన పోరులో ఆ జట్టును చిత్తు చేసింది. వారియర్స్ నిర్దేశించిన విజయ లక్ష్యాన్ని జెయింట్స్ 12 బంతులు మిగిలి ఉండగానే 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. 18 ఓవర్లలో గుజరాత్ 4 వికెట్ల నష్టానికి 144 పరుగులు చేసి విజయం సాధించింది. వడోదరలోని కోటంబి స్టేడియంలో జరిగినఈమ్యాచ్‌లో గుజరాత్ స్పష్టమైన ఆధిపత్యం చూపించింది. కాగా రెండో మ్యాచుల్లో గుజరాత్‌కు ఇది తొలి విజయం. అంతకు ముందు ఫిబ్రవరి 14న బెంగళూరు చేతిలో గుజరాత్ 6 వికెట్ల తేడాతో ఓడిపోయింది. లక్ష్యఛేదనలో గుజరాత్‌కుశుభారంభం లభించలేదు. బెత్ మూనీ, దయాళన్ హేమలత ఇద్దరూ డకౌట్ అయ్యారు. అయితే ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు అద్భుతంగా బ్యాటింగ్ చేసి గుజరాత్‌ను గెలిపించారు. కెప్టెన్ ఆష్లే గార్డ్నర్ 52 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. లారా వోల్వార్డ్ 22 పరుగులు చేసింది. ఆ తర్వాత హర్లీన్ డియోల్, డి ఆండ్రా డాటిన్ ఐదో వికెట్‌కు 58 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. హర్లీన్ 30 బంతుల్లో 34 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచింది. డి ఆండ్రా డాటిన్ 18 బంతుల్లో 33 పరుగులు చేసి అజేయంగా నిలిచింది. యూపీ తరఫున సోఫీ ఎక్లెస్టోన్ 2 వికెట్లు పడగొట్టింది. గ్రేస్ హారిస్, తహిలా మెక్‌గ్రాత్ ఇద్దరూ చెరో వికెట్ తీసుకున్నారు. అంతకు ముందు టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన యూపీ వారియర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 143 పరుగులు చేసింది. ఆ జట్టులో చాలా మంది బ్యాటర్లు బాగానే ఆడినా భారీ స్కోర్లు చేయలేకపోయారు. దీంతో నామమాత్రపు స్కోరుకే పరిమితమైంది. గుజరాత్ తరఫున ప్రియా మిశ్రా 3 వికెట్లతో అత్యధిక వికెట్లు పడగొట్టింది. కెప్టెన్ ఆష్లే గార్డనర్, డిఆండ్రా డాటిన్ ఇద్దరూ చెరో 2 వికెట్లు పడగొట్టారు. కాశ్వి గౌతమ్ 1 వికెట్ పడగొట్టింది.

# వాణిజ్యం

## లిక్విడిటీ లోటు భర్తీకి ఆర్‌బిఐ రూ.43 లక్షల కోట్లు

**ముంబై, ఫిబ్రవరి 17:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీ సవాళ్లను పరిష్కరించడానికి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. 2024 డిసెంబరులో బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి బ్యాంకింగ్ వ్యవస్థకు ఊతమిచ్చే చర్యలపై దృష్టి సారించారు. గత నాలుగు నెలల్లో సవాళ్లతో కూడిన లిక్విడిటీ పరిస్థితులను సమర్థంగా నిర్వహించేందుకు ఆర్‌బిఐ రూ.43.21 లక్షల కోట్లను చొప్పించింది. 2024 డిసెంబరు 16నుంచి 2025ఫిబ్రవరి 14 మధ్య బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీ లోటు రూ.30వేల కోట్ల నుంచి రూ.3 లక్షల కోట్లకు పెరిగింది. పన్ను ప్రవాహాలు, పరిమిత ప్రభుత్వ వ్యయం, రూపాయికి మద్దతుగా విదేశీ మార్కెట్లో ఆర్‌బిఐ భారీగా జోక్యం చేసుకోవడం ఈ మార్పునకు కారణంగా భావిస్తున్నారు. పెరుగుతున్న లిక్విడిటీ లోటును పరిష్కరించేందుకు, బ్యాంకింగ్ వ్యవస్థలోని సవాళ్లను ఎదుర్కోవడానికి ఆర్‌బిఐ కీలక చర్యలు తీసుకుంది. వేరియబుల్ రేట్ రెపో (విఆర్ఆర్) వేలం ద్వారా రూ.16.38 లక్షల కోట్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. రోజువారీ విఆర్ఆర్ వేలం ద్వారా రూ.25.79 లక్షల కోట్లను అందించింది. ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్ ద్వారా రూ.60,020 కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీలను కొనుగోలు చేసింది. విదేశీ కరెన్సీ కొనుగోలు-అమ్మకం ద్వారా సుమారు రూ.45 వేల కోట్లను వ్యవస్థలోకి చొప్పించింది. లిక్విడిటీ లోటు సమస్యలున్నప్పటికీ, ఓవర్‌నైట్ మనీ మార్కెట్ రేట్లు ఆర్‌బిఐ రెపోరేటు కంటే కొంచెం అధికంగానే ఉన్నాయి. 6.6శాతం నుంచి 6.74 శాతం మధ్య ట్రేడ్‌అవుతున్నాయి. కార్పొరేట్లు, బ్యాంకుల రుణ వ్యయా లపై ఇది నిరంతర ఒత్తిడిని పెంచుతోంది. దీన్ని పరిష్కరిం చాలని బ్యాంకర్లు ఆర్‌బిఐను కోరుతున్నారు. ఆర్థిక సవాళ్లను నిర్వహించడానికి, ఆర్థిక స్థిరత్వానికి మద్దతు ఇవ్వడానికి ఆర్‌బిఐ విస్తృత వ్యూహంలో భాగంగా ఇటీవలి పాలసీ రేటు కోతకు మద్దతు ఇచ్చింది. దాంతో పాటు బ్యాంకింగ్ వ్యవస్థలోకి లిక్విడిటీని చొప్పిస్తోంది.



## భారత్‌లో ఎఫ్ఐఐలకు భారీ రిటర్నులే


**ముంబై, ఫిబ్రవరి 17:** భారత ఈక్విటీ మార్కెట్లో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్ఐఐ) తరలిపోవడంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ స్పందించారు. భారత్‌లో పెట్టు బడులు పెట్టిన వారికి మెరుగైన ప్రతిఫలం అందుతోందని, అందుకే వారు లాభాల స్వీకరణకు దిగుతున్నారని చెప్పారు. పెట్టుబడులకు మెరుగైన రాబడులు ఇచ్చే వాతావరణం భారత్‌లో ఉందని పేర్కొన్నారు. ముంబైలో ఈ మేరకు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇదే అంశంపై ఆర్థిక శాఖ కార్యదర్శి తుహిన్‌కాంత పాండే మాట్లాడుతూ, ప్రపంచం ఎదుర్కొంటున్న ఒడుదుడుకుల్లో ఇదీ ఒకటి అని పేర్కొన్నారు. ముఖ్యంగా అమెరికాకు చెందిన ఎఫ్ఐఐలు తిరిగి వారి దేశానికి వెళ్లిపోతున్నాయని పేర్కొన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశమని, మున్ముందూ వృద్ధి కొనసాగుతుందన్నారు. ద్రవ్యోల్బణానికి సంబంధించి విలేకరులు అడిగిన ప్రశ్నకు నిర్మలా సీతారామన్ స్పందిస్తూ, ధరలను స్థిరంగా ఉంచేందుకు సప్లయ్‌కు సంబంధించి చర్యలను ప్రభుత్వం చేపడుతోందని, డిమాండ్‌కు సంబంధించిన ఆర్‌బిఐ నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ కింద ఉన్న బీమా హామీ మొత్తాన్ని రూ.5 లక్షలకు మించి పెంచాలని కేంద్రం ఆలోచన చేస్తున్నట్లు ఆర్థిక శాఖ కార్యదర్శి ఎం నాగ రాజు వెల్లడించారు.



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్


## స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 17:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. వరుసగా 8 సెషన్లుగా నష్టాలు చవిచూసిన సూచీలు, ఎట్టకేలకు స్వల్ప లాభాల్లో ముగిసాయి. ఉదయమంతా నష్టాల్లో చలించిన సూచీలకు ఆఖర్లో కొనుగోళ్ల మద్దతు కలిసొచ్చింది. ముఖ్యంగా బ్లూచిప్ స్టాక్స్ అయిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. ఇంట్రాడేలో 75,294.76 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 57 పాయింట్లు పెరిగి 75,996.86 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 30.25 పాయింట్ల లాభంతో 22,959.50 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 86.87 రూపాయలుగా ఉంది. బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, టిసిఎస్, ఇన్ఫోసిస్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 75.05 డాలర్ల వద్ద కొనసాగింది.




## జెఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్స్‌కు కొత్త ఎండి

**ముంబై, ఫిబ్రవరి 17:** జెఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా తన కొత్త మేనేజింగ్ డైరెక్టర్‌గా 'అనురాగ్ మెహ్రోత్రా'ను నియమిస్తున్నట్లు ప్రకటించింది. ఆటోమోటివ్ పరిశ్రమలో దాదాపు మూడు దశాబ్దాల అనుభవం ఉన్న అనురాగ్, ప్రముఖ దేశీయ, అంతర్జాతీయ కంపెనీలలో పనిచేశారు. సేల్స్, మార్కెటింగ్, స్ట్రాటజీ, వ్యాపార అభివృద్ధిలో కీలక పదవులు చేపట్టిన 'అనురాగ్



మెహ్రోత్రా' జెఎస్‌డబ్ల్యూ మోటార్ ఇండియాలో చేరడానికి ముందు, టాటామోటార్స్ కమర్షియల్ వెహికల్స్‌లో స్ట్రాటజీ అండ్ ఇంటర్నేషనల్ బిజిఎస్ వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేశారు. అంతకంటే ముందు ఫోర్డ్ ఇండియాకు ప్రెసిడెంట్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు. కంపెనీ మాజీ సిఇఒ, రాజీవ్ చాబా ఇకపై జాయింట్ స్టీరింగ్ కమిటీ సభ్యుడిగా నిర్వహణ, వాటాదారులకు సలహా ఇస్తుంటారు. బ్రాండ్‌ను దేశంలోని ప్రముఖ ఆటోమోటివ్ ప్లేయర్‌లలో ఒకటిగా తీర్చిదిద్దడంలో రాజీవ్ చాబా కీలక పాత్ర పోషించారు. ఈయన సారథ్యంలోనే కంపెనీ అనేక కొత్త ఉత్పత్తులను ప్రారంభించింది.

## హ్యుండాయ్ ఎగుమతుల్లో భారత్ టాప్

**ముంబై, ఫిబ్రవరి 17:** భారత దేశంలో 1999లో మొదలైన హ్యుండాయ్ ప్రస్థానం నేటికీ విజయవంతంగా కొనసాగుతోంది. ఇక్కడి నుంచి దాదాపు 60 దేశాలకు కార్లను ఎగుమతి చేస్తోంది. ఇలా ఇప్పటి వరకూ 3.7 మిలియన్లకు పైగా కార్లను రవాణా చేసింది. హ్యుండాయ్ కార్లకు ప్రపంచ వ్యాప్తంగా ఎందరో అభిమానులు ఉన్నారు. ఆధునిక టెక్నాలజీ, లేటెస్ట్ ఫీచర్లు, అనుకూల ధర కలిగిన ఈ కార్ల విక్రయాలు మార్కెట్‌లో జోరుగా సాగుతున్నాయి. ముఖ్యంగా ఐ10 విభాగంలోని ఐ10, గ్రాండ్ ఐ10, గ్రాండ్ ఐ10 నియోస్ కార్లు మన దేశం నుంచి దాదాపు 1.5 మిలియన్ల యూనిట్లకు పైగా ఎగుమతి అయ్యాయి. అలాగే వెర్నా, వెర్నా ట్రాన్స్ ఫార్మ్, ఫ్లూడిక్ తదితర వెర్నా విభాగానికి చెందిన 5 లక్షల యూనిట్లు తయారయ్యాయి. 2024లో ఎక్స్ టర్ మైక్రో ఎస్ యూవీ ఎగుమతులను కంపెనీ ప్రారంభించింది. క్రెటా, అల్కాజార్, వెర్నా, ఎక్స్ టర్, ఐ10 తదితర అనేక మోడళ్లు ఇక్కడి నుంచి విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి. సుమారు 25 ఏళ్లలో భారత్ నుంచి దాదాపు 150కి పైగా దేశాలకు కార్లను సరఫరా చేసినట్టు హ్యుండాయ్ కంపెనీ తెలిపింది. ఈ సంస్థకు తమిళనాడులో తయారీ కేంద్రాలు ఉన్నాయి. దక్షిణ కొరియా వెలువల ఈ కంపెనీకి అతి పెద్ద ఎగుమతి దారుగా మన దేశం మారింది. ఇటీవలే దక్షిణాఫ్రికాకు ఎక్స్‌టర్ మోడల్ ఎగుమతులు మొదలయ్యాయి. అక్కడి మార్కెట్‌లో భారత్ తయారు చేసిన ఎనిమిదో వాహనంగా ఎక్స్ టర్ గుర్తింపు పొందింది. భారత దేశం నుంచి ప్రయాణికుల వాహనాలను ఎగుమతి చేసే అతి పెద్ద సంస్థగా హ్యుండాయ్ మోటారు ఇండియా నిలిచింది. గత 25 ఏళ్లలో 3.7 మిలియన్ యూనిట్ల కు పైగా ఎగుమతి చేసి, మన దేశానికి గణనీయమైన ఫారెక్స్‌ను సంపాదించి పెట్టింది. అలాగే ప్రపంచ పటంలో మన దేశానికి మంచి గుర్తింపును తీసుకువచ్చింది. 2024లో హ్యుండాయ్ 1,58,686 వాహనాలను ఎగుమతి చేసినట్టు కంపెనీ తెలిపింది. అలాగే ఆఫ్రికాకు ఒక మిలియన్ వాహనాలను ఎగుమతి చేయడం ద్వారా మైలురాయిని సాధం చింది. భారతీయ ఇంజినీరింగ్‌పై ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న నమ్మకానికి చిరునామాగా మారింది.



## ఎగుమతులపై ట్రంప్ టారిఫ్‌ల ఎఫెక్ట్ తక్కువే!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** తమ దేశ ఉత్పత్తులపై సుంకాలను విధిస్తున్న దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతి సుంకాలతో విరుచుకుపడుతున్న విషయం విదితమే. ఇందులో మిత్ర దేశమైన భారత్‌కు కూడా ఎలాంటి మినహాయింపు ఉండబోదని ఇటీవల ప్రధాని మోడీ సమక్షంలోనే తేల్చి చెప్పారు. దీంతో మన దేశంపై వాణిజ్య ఆంక్షలు ఉండొచ్చని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అయితే అమెరికా సుంకాల పెంపువల్ల భారత ఎగుమతులపై తక్కువ ప్రభావమే ఉంటుందని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా తాజాగా ఓ నివేదిక వెల్లడించింది. 'ఇప్పుడున్న అంచనాలప్రకారం, భారతఉత్పత్తులపై అమెరికా అత్యధికంగా 15-20 శాతం వరకు సుంకాలు



విధించినా ఆ ప్రభావం మనపై పరిమితంగానే ఉంటుంది. మనఎగుమతులపై కేవలం 3నుంచి 3.5శాతం మాత్రమే ప్రభావం పడుతుంది. దాన్ని కూడా ఎగుమతుల లక్ష్యాలు పెంచుకొని తగ్గించుకునే అవకాశం మనకు ఉంది' అని ఎస్‌బిఐ తమ నివేదికలో పేర్కొంది. అంతేకాకుండా ఎగుమతుల్లో వ్యూహాత్మక వైవిధ్యం, విలువలు పెంచుకోవడం, కొత్త వాణిజ్య మార్గాలను అన్వేషించడం వంటి చర్యలతో అమెరికా సుంకాల ప్రభావాన్ని తగ్గించుకోవచ్చని ఎస్‌బిఐ అంచనా వేస్తోంది. ఐరోపా, మధ్యప్రాచ్యం, ఇతరదేశాలతో న్యూఢిల్లీ వాణిజ్య బంధం పెరుగుతున్న వేళ, సరఫరా గొలుసును బలోపేతం చేసుకునే అవకాశాలపై భారత్ దృష్టిపెట్టొచ్చని తెలిపింది. అప్పుడేఎగుమతుల్లో స్థిరత్వం సాధించొచ్చని అభిప్రాయపడింది. భారత్ ఉత్పత్తులపై అమెరికా గత కొంతకాలంగా స్థిరమైన సుంకాలను విధిస్తోంది. ప్రస్తుతం మన దేశ ఉత్పత్తులపై అమెరికా విధిస్తున్న టారిఫ్‌లు సగటు రేటు 3.3శాతం అయితే అమెరికా ఉత్పత్తులపై మన దేశం విధిస్తున్న టారిఫ్‌ల సగటు రేటు 17శాతంగా ఉంది. భారత్‌కు అమెరికా ఎగుమతి చేస్తున్న వస్తువుల విలువలో 75శాతం వరకు సగటు టారిఫ్ 5శాతం లోపే ఉంది. అందువల్ల సుంకాలు పెంచినా మనపై ప్రభావం తక్కువేనని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.